315673

Reg. No. 1118. దినపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 7-7-43 No. 82

దండయాత్రనుండి ఇండియా సంరక్షింపబడవలెను

'ప్రజలనూ, పత్రికలనూ తృప్తిపరచడం మేలు'

విలేఖరులసభలో భారత సర్వసేనాని ప్రకటన

న్యూఢిల్లీ, జులై 6:—

భారత సర్వసేనాని జెనరలు సర్ క్లాడ్ ఆకిన్ లెకుగాను ఉద్యోగ స్వీకరణానంతరం నేటిదినం మొదటిపర్యాయం పత్రికా ప్రతినిధులను సమావేశపరచి వారితో సంభాషించిరి.

పరస్పర సహకారము

సైనికనావిక వైమానికదళాల పరస్పర సహకారమును గూర్చి మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—నేను ఈ ఉద్యోగం స్వీకరించుటకు పూర్వం కొంతకాలము ఎట్టి అధికార పదవి లేక భారతదేశములోనుండెదిని. ఆసమయంలో ప్రజాభిప్రాయం కొంతవరకు తెలిసికొనుటకు నాకు అవకాశం కలిగింది. ప్రజాభిప్రాయం తెలిసికొనే విషయంలో అనధికారులకుండే సౌకర్యాలు అధికారులకుండవు. సైనికనావిక వైమానికశాఖలలో అన్ని విషయాలలోను పూర్తి సహకారం కనుపడుచున్నదని అనధికారులు చెప్పిన మాటలవల్లను నా అనుభవమువల్లను స్పష్టమగుచున్నది. ఇది చాలా సంతోషకరమగు విషయము. ఇంకను కొన్నిలో పాలున్నవి. కాని ఈ శాఖలలో పనిచేయుచున్న బ్రిటిషువారితోను భారతీయులతోను పరస్పరమైత్రి ఆదరణలు అధికమగుకొలది ఈ లోపాలు పూర్తిగ తొలగిపోవును.

యుద్ధము - భారతదేశము

యుద్ధక్రమంలో భారతదేశ ప్రాముఖ్యమునుగురించి మాట్లాడుచు వీరిట్లుచెప్పిరి:—యుద్ధ కార్యక్రమంలో రెండు సంవత్సరాల క్రిందటికన్న నేడు భారతదేశానికి అత్యధికమగు ప్రాముఖ్యం ఏర్పడినది. రెండు సంవత్సరాలకు పూర్వం యుద్ధప్రదేశాలకు భారతదేశం ఎంతోదూరంగ నుండెను. కేవలం యుద్ధోద్రంగాలకు పంపవలసిన ఆయుధ సామగ్రిని ఉత్పత్తిచేయు కేంద్రంగ మాత్రం వుండెను. ఇరాకులో తిరుగుబాటు జరిగినప్పుడు మాత్రం భారతదేశంనుండి సేనలను పంపవలసివచ్చెను. అంటేకన్న భారతదేశానికి యుద్ధంలో ప్రత్యక్షసంబంధం లేకుండెను. కాని జపాను యుద్ధంలో దిగగానే పరిస్థితులు పూర్తిగ మారినవి. ఇండియా ఒక యుద్ధ కేంద్రమయ్యెను. శత్రువువల్ల రాగల అపాయం ఎదుర్కొనుటకు భారతదేశం సరిహద్దులను సంరక్షించుకొనవలసి వచ్చెను. నేటిదినం మనము భారతదేశాన్ని కేంద్రంగ ఉపయోగించి జపానును యెదిరించుటకు సిద్ధపడుచున్నాము. ఈ విధంగ కేవలంగ పట్టణ కేంద్రంగయున్న ఈ దేశము నేడు మనకు ప్రాముఖ్యమగు యుద్ధ కేంద్రంగ మారినది.

ప్రజల సహకారం

సావధానంగ తాను చెప్పిన మాటలను విన్నందుకు పత్రికా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుచు ప్రధాన సేనాని ఇట్లు చెప్పెను:—పత్రికా ప్రతినిధులను కలసికొని మాట్లాడుటకు నాకు అవకాశం లభించినందులకు సంతసించుచున్నాను. నేను సైనికుడైనను సైనికశాఖలకు పత్రికలసహాయం యెంత అమూల్యమైనదో నాకు తెలుసును. భారతదేశంలో మధ్యధరా ప్రాంతంలోనుండి పత్రికలకంటె చిరాకుపరచిన విషయం నాకు తెలుసును. ముఖ్యవిషయాలు సరించి మరికొన్ని వివరాలు మీకు తెలపవలయునని నా అభిలాష. అయినను కొన్ని సందర్భాలలో మనస్సులో ఉన్నదంతా బయట చెప్పడానికి కిలుండదనే విషయము మీకు తెలుసును. కాని దాపరికం లేక అన్ని విషయాలు ఎంత బాహాటంగ బయటపెట్టితే అంత లాభకరమని నా మాట్లాడు నాకు దృఢాభిప్రాయమున్నది. నిజస్థితి చెప్పితే ప్రజలకు ఒక విధమైన సంతృప్తి కలుగుచుండు. ప్రజలలో సంతృప్తి ఏర్పడినప్పుడు యుద్ధకార్యాలకు వారి సహకారం ఎక్కువగ పొందుటకు వీలగును. అట్టి సహకారం కూడ అప్పుడు లభించును. ఈ సమయంలో మన ముఖ్యోద్దేశం విజయవంతంగ యుద్ధాన్ని కొనసాగించడమే.

కాంగ్రెస్ వాదులు సమావేశము కావలెను

అవష్టంభమును తొలగించుటకు మున్షీగారి సూచనలు

స్వరాజ్యపార్టీ వంటి సంస్థ నేర్పరుపవలెను

బొంబాయి, జులై 6:—

కే. ఎమ్. మున్షీ గారు యీక్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఇరువదల చెరసాలనుండి విడుదల చేయబడిన సంగ్రామముల కాంగ్రెస్ నాయకులు శ్రీ గోపీనాథ్ శ్రీవాస్తవ గారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు, ప్రస్తుత పరిస్థితుల నెదుర్కొనుటకు కాంగ్రెస్ వాదులు గైకొనవలసిన చర్యను వివరించియుండెను. 'ఆంగ్లేయులు దేశమును వదలిపెట్టి వెళ్లవలెనను ఉద్యమములో చేరనట్టియు, 'ఈ ప్రజాపోరాటమునుండి తిరిగి వచ్చినట్టి' కాంగ్రెస్ వాదులును కాంగ్రెస్ అభిమానులను ఒక్కచోట సమావేశమై సంస్థాపారత్వము వల్లను, అవ్యవస్థిత నిరర్థకమగు ప్రయత్నములు చేయుటవల్లను జాతీయశక్తులు సన్నగిల్లిపోకుండ యూహవలసిన సమయమిప్పుడు వచ్చినది.

నూతన పరిస్థితులు

దేశములో నూతన పరిస్థితు లుదయించినవి. మొదటిది, యుద్ధము నూతనఘట్టములో ప్రవేశించినది. భారతదేశమునుండి యుద్ధము చేయు బ్రిటిషు అమెరికను సేనలకును బర్మానుండి యుద్ధముచేయు జపాను సైన్యములకును త్వరలో సంఘర్షణ కలుగవచ్చును. రెండవది, భారతదేశము చాలా హీనస్థితికి వచ్చుటచే సాధారణ పరిస్థితులలో కడుంగడు హేయముగా నెంచబడు విషయములు నాయకులపలు గమనింపనిస్థితి యేర్పడినది. మూడవది జాతీయశక్తుల నడంచుటకు బ్రిటిషువారు గావించిన ప్రయత్నములలో కొన్నిఘట్టము సమాప్తమైనది. జాతీయవాదులు దేశశ్రేయస్సును సింహావలోకనము గావింపవలసిన ఆవశ్యకత కలిగినది.

ఇప్పుడేమిచేసినను స్థితిగతులు చక్కబడగలవని చెప్పవచ్చును. మనము చేయ వీలగు పనులవలన దేశమునకు మేలు కలుగునని చెప్పవచ్చును. నాయకులుగా నంగీకరింపబడిన వారు కారాగారములలో నుండుటవల్ల కాలం ప్రతీక్షించుట తప్ప యితర జాతీయవాదులు చేయగల దేమియు లేదని వాదింపవచ్చును. ఈ వాదములు నా కెంతమాత్రము నచ్చుటలేదు. గాంధిగారును, దేశప్రజలచే నంగీకరింపబడిన యితర నాయకులును చెరసాలలలో నున్నంతమాత్రమున వెలుపలనున్న ఇతర నాయకులుతమ బాధ్యతను తప్పించుకొనవీలులేదు. ప్రజలకు అధైర్యము, నిరుత్సాహము కలుగకుండ చేయుటకును, ప్రస్తుత కష్టస్థితిలో దేశమును నడుపుటకును తమకు

(2 వ పేజీ చూడుడు)

'మంత్రులపైకి వుద్యోగులరెచ్చగొట్టెను'

బెంగాల్ గవర్నరుపై హక్కుగారి ఆరోపణలు

హక్కు, గవర్నరులకు జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు

కలకత్తా, జులై 6:—

హాకోగారు గవర్నరుగారికి 1942 సం॥ ఆగస్టు 2 వ తేదీని ఒక లేఖ వ్రాసినట్లు నిన్నటిరోజున బెంగాలు అసెంబ్లీలో మాజీ ప్రధాని ప్రకటనలో తెలుపబడెను. ఆ లేఖ యీ దిగువ ప్రకటింపబడినది.

"కాంగ్రెసు చేసిన తీర్మానంవల్ల భారతదేశంయొక్క భవిష్యత్తు విషయమై మన అందరి మనస్సులు కలవరము చెందియుండు ఈ సమయమున మీకు నేనీ జాబును తప్పనిసరిగా వ్రాయవలసి వచ్చినందుకు నా కెంతయో కష్టముగా నున్నది. యీ లేఖను వ్రాయకుండినచే మంచిదని నాకు తోచినప్పటికిని, 'సందర్భములబట్టి గత్యంతరం లేకున్నది.

ఈ వివారకరమైన పనిని నేనుచేయవలసిన పరిస్థితిని కల్పించుటలో మీరు కూడా కొంతవరకు బాధ్యులే యని విరోధ్మగమాటనుగా తెలుపవలసి వచ్చినందుకు నాకు చాలా మనోవ్యథ కలుగుచున్నది. మీరు రాష్ట్రముయొక్క గవర్నరు. నేను మీయొక్క ప్రధానమంత్రియు ముఖ్య సలహాదారుడును అయియున్నాను. మన పరస్పర సంబంధాలవల్ల ఉభయులు కొన్నివిధులు ధర్మాలు పాటించవలసియున్నది. మీరు పెడత్రోవలో పోవుచున్నట్లు నాకు తోచినయెడల స్నేహపూర్వకముగా తప్పక మీకు చెప్పవలసిన విధి నాకు కలదు. అట్టి సమయములలోనైను మీరకయుండినయెడల మీపట్లను రాష్ట్రప్రజలపట్లను నాధర్మమును నేను సరిగా నిర్వర్తించనివా డనగుదును. బెంగాలులో రాజ్యాంగ ప్రతిష్టంభన లేకుండునట్లు చేయుటకు నేను నా మనోభావాలను దాచకుండా తెలుపవలసిన సమయ మాసన్నమైనదని నానమ్మకం. మీ రవలంబిస్తున్న విధానము తుదకు బెంగాలునందు రాజ్యాంగ ప్రతిష్టంభనకు దారితీసి ఇండియా చట్టం సెక్షను 93 ప్రకారం పరిపాలింపబడే రాష్ట్రాల స్థితికి దెచ్చునని పలుమారు మీకు జెలిపియే యున్నాను. మీరు కొందరు ఉద్యోగస్థుల మాటలువింటూ మంత్రులను నిర్లక్ష్యపరచి ప్రభుత్వకార్యదర్శులు యితర ఉద్యోగస్థులతోనే వ్యవహారాలు జరుపుచు వచ్చునని తలుస్తూ మీరు రాష్ట్రపరిపాలన కార్యములు చేయుట సరికాదని నమ్మకుటకు నేను ప్రయత్నించితిని. ప్రధానమంత్రిగా నుంటూ యీ మీ వైఖరిని అక్షేపించక ఊరుకో లేను. వ్యవహారములను చక్కబెట్టు ఉద్దేశ్యముతో కడపటి యత్నము యీ మరొక లేఖ వ్రాయ నెంచినాను. ప్రధానికి గల హక్కులను నిలబెట్టుకొనవుద్దేశ్యముతోనే నేను నా యీ జాబును వ్రాస్తున్నాను. దీనివల్ల గవర్నరను మీకును ప్రధానియను నాకును రాజకీయముగా పోట్లాట ఏర్పడినట్లయితే పర్యవసానములను లక్ష్యంచేయకుండా నా విధిని తప్పక చేయగలను.

పరిపాలనలో జోక్యము

మొత్తంమీద రెండురకాల వ్యవహారాలలో మీరు జోక్యబద్ధమైన గవర్నరు బాధ్యతను సరిగా చలాయించక పోయితిరి. పరిపాలనకు సంబంధించే ప్రతి స్వల్పవ్యవహారములలో కూడా మీరు స్వతంత్రముగా జోక్యము కలుగజేసికొన్న సందర్భాలు చాలా కలవు. ఇండియా చట్టంప్రకారం గవర్నరులకు మినహాయింపబడ్డ విషయాలందుకూడా మీరు జోక్యం కలుగజేసికొన్నారు. అనవసరముగా ఆ విధముగా మీరు జోక్యం కలిగించుకొనుట మంత్రులు ఏకీతిగా సహింపజాలరో ఆలోచిస్తే మీరే ఈ తీరు గలతి. చట్టం ప్రకారం మంత్రులకు గల స్వల్ప ఆధికారములలో అడ్డు తగిలితే వారికెంత కష్టముగానుండునో ఊహింపవచ్చును. ముఖ్యముగా ఇండియాచట్టమేఅన్యాయంగా నున్నది. ప్రభుత్వోద్యోగులు అధికారులన్నీ యున్నవి. బాధ్యత లేమీలేవు. కాని మంత్రులకు బాధ్యతలు మాత్రమేయున్నవి గాని అధికారాలే లేవు. మంత్రులకు అధికార ముండేలాగున పైకి తెలుపబడుచూ నిజముగా సర్వాధికారములు శాశ్వత ప్రభుత్వోద్యోగుల చేతులలో యిమిడింప జేయబడియున్నది. ఇట్టి రాష్ట్రపరిపాలనా స్వాతంత్ర్యం యుద్ధముగా బూటకమై యున్నది. గనుక మంత్రులకు గల కొద్ది అధికారములలో అధికారులు మళ్లీ జోక్యం కలుగజేసికొనుట న్యాయంకాదు. మీరావిధముగానే చేస్తున్నారని తెలుపవలసి యున్నందుకు నాకు విచారము గలుగుచున్నది.

మీరు స్వంతముగా జోక్యం కలుగజేసికొనుట అట్లుండగా ప్రభుత్వోద్యోగులు మంత్రుల అధికారములను లక్ష్యపెట్టనట్లు వారిని ప్రత్యేకముగాను పరోక్షముగాను మీరు ప్రోత్సహించిన వ్యవహారాలు రెండురకంలో చేరినవి.

పైన తెలిపిన విధములలో మంత్రులకు మీరు అడ్డుతగులుటయే గాక క్యాబినెట్ సభలలో మంత్రులు అభిప్రాయాలు తెలుపుటకు అవకాశమే యొసగక మీయొక్క భావాలను నిర్ణయాలను మంత్రులు ఒప్పుకొనేలాగున నిర్బంధించే వైఖరిని మీరు వహించినందుకు కూడా నేను వగచుచున్నాను. అట్టి వైఖరి మీరు వహించుటకు ఉద్యోగుల సలహాలను వినడమే కారణము.

నిజమగు రాజకీయవేత్తగ నుండుము

గవర్నరుకు వ్రాయులేఖలో యిట్టి వాక్యాలు చాలా కఠినముగానే యుండునని నాకు తెలిసియు, నా మనోభావాలను దాచకుండా నిర్మొగమాటముగా యీ రీతిని తెలుప నిశ్చయించినాను. నా సలహాను మీరు పాటింతురో లేదో అనే విషయం నాకు అవసరం లేదు. పాటించవలెనా లేదా అనే విషయం మీరు నిర్ణయించుకోవలసినపని. అది అభిమాన విశ్వాసములపై ఆధారపడియుండును. భారతదేశ ప్రస్తుత స్థితిగతులవంటి స్థితిని ఎదుర్కొనవలసిన సందర్భము బ్రిటిషు అధికారులకు చరిత్రలో మరెన్నడూ ఉండబోదు. సామ్రాజ్యాల పుజారులను కదిలించే సంభవాలు ప్రపంచములో కలుగుచున్నవి. ఇండియాలో యిప్పటికిన్నిస్థితి దేశప్రజల భవిష్యత్తునే గాక ప్రపంచమంతటి పోట్లకొలది ప్రజల భవిష్యత్తుకూడా మార్చునట్టిదిగా నుంటున్నది. ఈ పరిస్థితులను అధికారులు విశేష రాయకీయపరిజ్ఞానముతో నెదుర్కొనవలసియున్నది. గనుక మీరు

(4..వ పేజీ చూడుడు)

20 గురు చనిపోయిరి, 58 గాయపడిరి

నర్సరావుపేటవద్ద రైలుప్రమాదం వివరాలు

మదరాసు, జులై 7:—

ఎం. ఎస్. ఎం. రైల్వే ఏజెంటుగారు యిట్లు వ్రాస్తున్నారు.

రైలు ప్రమాదమునందు మొత్తము 20 మంది చనిపోయినట్లు 58 గాయపడినట్లు యిప్పటికి తెలిసెను. వారిలో 56 గురు వైద్యసహాయము పొందిన నానక యింట్లకు పంపబడిరి. ఇంక నిద్దరు ఆస్పత్రులలో నున్నారు.

* * *

ప్రమాదం వరిగినచోటు

నర్సరావుపేటకు రెండు స్టేషను లావల సంతనుగలూరు స్టేషను చేరువగ 453 మైలు వద్ద యీ రైలు ప్రమాదం సంభవించింది.

తెజవాడనుండి గుంటకలు పోవుచుండిన ప్యాసింజరు రైలుప్రమాదమునందు చివర పెట్టె తప్ప మిగిలిన రిజర్వుగా కంపార్టుమెంటులు పడిపోయిన ప్రమాదమునందు 18 శవములుయింతవరకు దొరికినవి. మదరాసునుండి స్పెషలురైలు వచ్చింది. డిప్యూటీ చీఫ్ ఇంజనీరు చీఫ్ ఆపరేటింగు సూపరెన్టెంటు, గుంటూరునుండి పోస్టలు సూపరెన్టెంటు అచ్చటికి పోయిరి. సహాయకార్యములు జరుగుచున్నవి. వివరములు పూర్తిగ తెలియలేదు. ఆంధ్రదేశంలో యింత ఘోరమగు రైలుప్రమాదం కొన్నేండ్లనుండి ఎరుగము.

మదరాసు, జులై 7:—

మదరాసునుండి తెజవాడనుండి రైల్వే ఉద్యోగులు వైద్యసహాయంతో నూడు స్పెషలురైళ్లలో అచ్చటికి పోయిరి. ఎం. ఎస్. ఎం. ఏజెంటు అచ్చటికి వెళ్లిరి.

సింహళంలో ఇండియా ప్రతినిధి

అనీగారి నియామకం

ఢిల్లీ, జులై 6:—

సింహళంలో తమప్రతినిధిగా వకరిని నియమించడానికి యిండియాదొరతనం వారు నిశ్చయించారు. దీనికి సింహళం దొరతనంవారుకూడా అంగీకరించినందున రాజప్రతినిధి కార్యాలయంలో యీమధ్య సభ్యుడుగావుండి ఆ పదవికి రాజీనామా నిచ్చిన ఎం.ఎస్. అనేగారు నియమింపబడిరి.

రష్యాయుద్ధం తీవ్రతర మౌతున్నది

నష్టంలెక్కించక పురోగమించుటే జర్మనుసంకల్పం

ఇప్పటికే పదివేల శత్రుసేన నష్టమైనది

మాస్కో, జులై 6:—

మాస్కోరంగ దక్షిణభాగమున, ఓరెలు వద్దను ఇంకను దక్షిణమున కుర్స్కువద్దను ఇంకను దక్షిణమున బియల్గరాడువద్దను, ఆరంభమైన శత్రువిజృంభణమును ఆరికట్టు టకు సోవియటు సేనలు పట్టుదలతో పని చేయుచున్నవి. రష్యనులు జర్మనులకుండ ఇచ్చట యుద్ధరంగమునకు క్రొత్తసేనలను నిచ్చలనిడిగా పంపుటవల్ల యుద్ధతీవ్రత, పోనుపోను ఇంకను అతిశయించుచున్నదని జర్మను అధీనమందున్న ప్యారిసురేడియో చెప్పెను.

వేలకొలది జర్మను టాంకులు

శత్రువు ఇచ్చట పెద్దసైజువియను లైగరు టాంకులను కొన్ని వందలను, చిన్న టాంకులను కొన్ని వేలను ఉపయోగించుచున్నారు. రాత్రి చాలాతక్కువగు కాలము గనుక 24 గంటలు విడువకుండ పోరు కొనసాగుచున్నది. ప్రారంభమున కలుగనష్టము ఎంతైనను వారి లక్ష్యం పెట్టకుండ ముందుకు చొచ్చుకొని పోవుట శత్రు సంకల్పము.

10 వేల శత్రుసేన నష్టం

గాయపడి నప్పటికి సురక్షిత స్థలములకు చేర్చబడినవారిని లెక్కలో చేర్చకుండ జర్మనులు 10 వేల సేనను నష్టపడినట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

యుద్ధ క్రమము

మాస్కోరంగ దక్షిణభాగమున తమ సైన్యముల పార్శ్వభాగమును రక్షించుకొను నుద్దేశ్యముతో ఓరెలను కుర్స్కునను మిస్సెన్కు వద్ద జర్మనులు యుద్ధము ప్రారంభించినట్లు సోవియటు ప్రకటనలో కలదు. ఈ యుద్ధమంత పెద్ద ఎత్తులోనిది కాదు.

కుర్స్కువద్ద జరుగుచున్న సమరము గణనీయమైనది. కుర్స్కుకు 50 మైళ్ల చుట్టు అర్ధచంద్రాకృతిగా శత్రుసేనలు విస్తరించియున్నవి. కుర్స్కు ఓరెలుల మధ్య గల ఎత్తయిన భూమిని పూర్తిగా పట్టివేయుటకు శత్రువు పాటుపడుచున్నాడు. ఇప్పుడు దీనిలో కొంతభాగము సోవియటు వశమందున్నది. కొంతభాగము శత్రువుచేతిలో నున్నది. ఈ ఉన్నత భూమి లాగావు-బ్రియాన్స్కు-రైలుమార్గము కుర్స్కు-ఓరెలు రైలుమార్గముల మధ్యగా నున్నది.

బియల్గరాడు ప్రదేశమున సోవియటు పంక్తుల భేదనం

కుర్స్కుకు దక్షిణమున బియల్గరాడు ప్రదేశమున 40 మైళ్ల పొడుగున యుద్ధము కెలరేగుచున్నది. జర్మను సైగరుటాంకుల మొత్తములను, రష్యనుల పెద్ద బారు ఫిరంగులను, యథాస్థానమునకు మరలించెను. జర్మనులు సైగరు టాంకులను రష్యాలో ఉపయోగించుటకు కిదే మొదలు. ఈ తేపటివిమీదనే వా రెక్కువగా ఆధారపడియున్నారు. మొదట ఇక్కడ వారిటాంకులు గుమాలు సేన కొద్దిసంఖ్యగానే వచ్చెను. శీఘ్రాతి క్రమముగా వాటిసంఖ్య విపరీతముగా వృద్ధియయ్యెను. సోవియటు సైనిక పంక్తులలో జర్మనులు రెండుచోట్ల సందు దీసికొనగలిగిరి. కాని ఎక్కువదూరము సుంగుకుపోగలుగలేదు. ఈ సంగతి రష్యను ప్రకటనలో కలదు.

ఉభయపక్షముల బలాబలములు

శత్రుశాల్పలములు టాంకుదళములు సుశిక్షితమైనవి, మంచి ఆనుభవముగలవి. శత్రువుకు విమానబలమునకు లోటున్నట్లు కనబడదు.

ఈ 8 నెలల గడువులో రష్యనులును తమ రక్షణలను గట్టి చేసికొనిరి. టాంకులను శోధించి అనేక విషమపరిస్థితులలో వారికి విజయము చేకూర్చిన శ్రేష్ఠమైన ఫిరంగులు వారికి గత సంవత్సరము కన్న ఇప్పుడు ఎక్కువగా నున్నవి. ఎక్కువ శక్తివంతమైనవి ఉన్నవి. ఆ మోఘమని పేరుపొందిన జర్మను డైవుబాంబరులను కేలకు దొర్లింపగలిగిన యూన్ ఫైటర్లను రష్యను లిప్పుడు విరివిగా వాడుచున్నారు.

జర్మనుల ఎత్తులు

రష్యను ఫిరంగిపంక్తులనుజాటి పోవుటకై జర్మనుసేన ఇటుపండి అటు, అటునుండి ఇటు తిరిగి ఎచ్చటనైనను సందుదొరుకునా అని జాగ్రత్తగా అన్వేషించెను. వా రెచ్చటకు పోయిన అచ్చటను రష్యనులు తమ ఫిరంగులను తరలించుకొని పోయి అడ్డపడుట వల్ల ఇటువంటి ఎత్తులు ఫలించుట లేదు.

800 జర్మనుటాంకుల నష్టము

శత్రువు 24 గంటలలో సుమారు 500 టాంకులు పోగొట్టుకొన్నట్లు సోవియటు ప్రకటన తెలుపుచుండగా, సుమారు ఎనిమిది వందలను కోల్పోయి యుండునని రాయిటరు ప్రత్యేకవిలేఖరి లెక్కవేయుచున్నాడు.

వేసవియుద్ధము కాదా?

కుర్స్కు ఓరెలులమధ్యనున్న ఉన్నత భూమిని ఆక్రమించుకొనుట జర్మనుల ప్రధానలక్ష్యముగా కనుపించుచున్నది. అంతకన్న జర్మనులు పెద్ద ఎత్తు పెట్టుకొనియుండరనియు, జర్మనులు కడచిన వేసవి కాలములో వలె పెద్దయుద్ధమును ఇప్పుడు రష్యాలో ప్రారంభించినది సిద్ధాంతీకరించుటకు వీలులేదనియు, కొలదివారములలో బ్రిటిషు అమెరికను సేనలతో జర్మనీ పోరవలసి యుండుననియు రాయిటరు సైనిక వ్యాఖ్యాత వ్రాయుచున్నాడు.

రష్యనులు నిలువద్రొక్కుకొనిరి

బియల్గరాడు ప్రదేశమున జర్మను టాంకులు రష్యను పంక్తులలో ప్రవేశించి నప్పటికిని, వాటిచెంబడి జర్మను సేన ప్రవేశింపకుండ రష్యను సైనికు లడ్డుపడగలిగిరి.

జర్మనులు పట్టుకొన్న రెండు గ్రామములను తిరిగి లాగికొనిరి.

భయంకర విమానదాడులు

యుద్ధరంగమగు ఓరెలు, కుర్స్కు -బియల్గరాడు ప్రాంతమున రెచ్చిపోయిచున్న శత్రు సైనికుల సమూహములపైన సోవియటు విమానములు ఇష్టమువచ్చినట్లుగా బాంబులు వడజల్లెను. జర్మనుల టాంకులు ఫిరంగుల పంక్తులు భగ్నమై పెంటకుప్పలవలె పడియున్నవి.

వెలికీల్యూకీవద్ద రష్యను విజృంభణం

పశ్చిమోత్తరరంగమున వెలికీల్యూకీ వద్ద రష్యనువిజృంభణమునకొనసాగుచున్నది. ఫిరంగిబలములు రష్యనులు శత్రుసేనలో 1½ మైళ్ల దేశమును చేజిక్కించుకొన్నట్లు పంక్తులో సోవియటు సేన టాంకులు ప్రవేశించి ఆందు పూడుకుండ దూయుచున్నవి.

ఫ్రెంచి స్వాతంత్ర్యకమిటికి ఇతరప్రభుత్వాల అమోదము

లండను, జులై 5:—

బెల్జియం ప్రభుత్వం, డెన్మార్కు ప్రభుత్వం, లక్సెంబర్గు ప్రభుత్వం, హాలెండు ప్రభుత్వం, యుగోస్లేవియా ప్రభుత్వం, గ్రీకు ప్రభుత్వం ఏర్పడిన ఫ్రెంచి స్వాతంత్ర్యకమిటిని సక్రమమైన ప్రభుత్వివర్గంగా అమోదించెను.

దక్షిణ అమెరికాలోని యురుగ్వే ప్రభుత్వమున్నూ ఉత్తర అమెరికాలోని మెక్సికో ప్రభుత్వమున్నూ అదేవిధ మమోదించెను.

క్షామపీడితులైన రాయలసీమ సోదరులు

కోస్తాజిల్లాల ఆంధ్రులకర్తవ్యము

'దేశభక్తు'ని విజ్ఞప్తి

అడపులదీవి, జులై 5.—

రాయలసీమ ప్రజల క్షామనివారణకు తూర్పుజిల్లాల ఆంధ్రులు తోడ్పడవలసిన అవశ్యకతను గురించి శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు గారి క్రింది విజ్ఞప్తిని చేసినారు.:—

ఆంధ్రమహాసభాగ్యకులును పరమపూజ్యులు నగు శ్రీ మహారాజ కమూన్ సర్ విజయరామగారు రాయలసీమలో కరవుచే బాధపడుచున్న మన ఆంధ్రసోదరుల సహాయార్థము నిధి వసూలుచేయుటకు బద్ధకంకణులై బయలుదేరబోవుచున్నారు. కావున తూర్పుజిల్లావారు ఈతరుణమున తమ విధిని సక్రమంగ యుదారమనస్కులై తమతమ శక్తికొలది విరాళముల నొసంగి ఆంధ్రమహాసభికులకు శ్రీరామగారు చేపట్టిన ఈ మహాకార్యమును జయప్రదము గావింపవేడుచున్నాను.

ఈ కార్యనిర్వహణము కష్టసాధ్యములబడుచున్న తోడిమానవులయెడ సహజమగుసానుభూతి జూపి మనయందలి మానవత్వమును ప్రకటించుటు మాత్రమేకాదు. రాయలసీమవారు ఆంధ్రమాతకు హృదయప్రియులు. ఆంధ్రజాతికి చేరుతెచ్చిన కృష్ణదేవరాయాది వీరపుత్రులను సామ్రాజ్యచక్రవర్తులకును వారి యాస్థానమునకే యుండి ఆంధ్రసాహిత్యమునకు పన్నెట్టిన పెద్దనాది ఆంధ్రకవులను మన యాంధ్రమాత కడుపుపంటలే. పూర్వకాలమున నొకప్పుడు ఆంధ్రదేశమున కెల్ల కీర్తిజ్యోతివెలిగించినది రాయలసీమ. అట్టి పుణ్యదినములలో ఆంధ్రమాత ఆనందవిహారము సల్పిన రంగభూమి రాయలసీమ ఆంధ్రచరిత్రమునందలి ప్రౌఢ ఘట్టములకు ఆటపట్టు రాయలసీమ. కృష్ణదేవరాయల యుద్ధరంగములందు యోధశిబిరముల ప్రక్క రత్నరాసులకు పట్టభూమియైనది రాయలసీమ.

అట్టి భాగ్యభూమి నేడు పాడిపంటలకు కరవై ఆమెబిడ్డలు తినుటకు అన్నమునూ కట్టబట్టయును లేక మలమలమాడుచుండి వారితోడబుట్టువులమైన మనము తూర్పు జిల్లావారము దాక్షిణ్యము వహించి వారి బాధల నొక కొంతయైన తొలగించుటకు చేలపైనంత ప్రయత్నము చేయకుండుట జ్ఞాతిపైరమును ప్రకటించును. ఇట్టివిపత్తున బాపుటకు మనకెవర్వగల సహాయము స్వల్పమనుట సత్యము. అందుకు తగిన తోడ్పాటు ప్రభుత్వమువారివల్లనే పంఘటిల్లవలెననుటయు నిక్కమేకాని యధాశక్తి తెనుపడికులైన తోడివారలకు మనము తోడ్పడకుండుట దోషము. అందును మనకు సోదరులైన రాయలసీమ వాసులకు చేతనైనంతమాత్రమైన చేయూతనాసంగక పోవుట మరింత దోషము.

ఈ సమయమున పరమేశ్వరానుగ్రహమున అట్టి తోడ్పాటుగావించుటకు తూర్పు తీరవాసులను మనకు ఒక కొంత సౌకర్యమేర్పడినది. మరియును తోడివారలగు రాయలసీమవారికి సహకారమొనర్పుట కవకాశము సిద్ధించినది. వారికుపకారమును గనుగొనించి నిక్కమగు హృదయవేదన పొందని ఆంధ్రుడెవ్వడు నుండడని నా విశ్వాసము. కావున రాయలసీమవాసులయెడ సంపూర్ణ కాటిణ్యముకు వహించి సహాయ మొనర్పి వారిని ప్రేమబంధములగట్టివేయుటకు ఇదియే గొప్ప తరుణము. ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు ఈదుదోడుగ మనతోడ నడచి కార్యసిద్ధికి పాటుపడుటకు రాయలసీమవారి మనస్సంతోషములను మాన్పి వారి హృదయములందు నిండు విశ్వాసము నెలకొల్పుట కిదియే మంచియదను.

కాబట్టి మన తూర్పుజిల్లావారు ఇట్టి అవకాశమును గోల్పోక విశాలహృదయులతో ఈ ఉద్యమమును జయప్రదము గావించి రాయలసీమ సోదరుల సహకారమునకు పాత్రులగుదురని విశ్వసించుచున్నాను.

మీ సేవకుడు

పళ్లెమును సరిగా కడగలేదని వాణ్ణి తిట్టారు. మీ అనుగ్రహం వెంటనే పొందాలనే వుద్దేశంతో, ఆ రోజున తాను బజారుకు వెళ్లినప్పుడు మీకుగాను

జాబ్‌కో

కొని తెచ్చాడు. దాంతో అతని తప్పును మరచిపోయి, అతని తెలివి కెంతో మెచ్చుకున్నారు.

నెం 9

కృతజ్ఞత

త్రమ ఏకైకపుత్రిక ఇటీవల మరణిం చిన సందర్భమున సానుభూతి చూపుచు ఉత్తరములు వ్రాసి, సందేశములను పంపిన బంధుమిత్రు లందరకును డాక్టరు గంటి సత్యనారాయణగారు, పార్శీకాలనీ, దాదరు, బొంబయి, కృతజ్ఞతను తెలుపుచున్నారు. అనారోగ్యమువలన వేర్వేరుగ వారందరకును స్వయముగ ప్రత్యుత్తరములను వ్రాయజాలనందులకు చింతిల్లుచున్నారు.

కావలెను

ఆంధ్రా యూనివర్సిటీ, గుంటూరు రికగ్నయిజు కాబడిన ఆస్పత్రి యందు తర్ఫీదు నొందిన అభ్యర్థులనుండి యూనివర్సిటీ హాస్టలు డిస్పెన్సరీలో వార్డుబాయి ఉద్యోగమునకు, నెలకు రు 12 ల జీతంపైన పనిచేయుటకు దరఖాస్తులు కావలెను. సదరు దరఖాస్తులు 20-7-43 తేదీలోపుగా, రిజిస్ట్రారుగారికి చేరులాగున పంపుకోవలెను. ప్రథమచికిత్స పరీక్షయందు ప్యాసయినట్లు సర్టిఫికెట్టు కలిగియున్నవారికి ఆధిక్య మివ్వబడును.

గుంటూరు 5-7-43 } కె. వి. గోపాలస్వామి, రిజిస్ట్రారు.

ప్రకటనలు

కృష్ణాజిల్లా సాహిత్యవనంలో చేరిన తోటమాలులు, భావమేఘాలు, వసంతులు 11-7-43 ఆదివారం ఉదయానికి బెజవాడలో చేయు కార్య నిర్వహణాధికి హాజరు కావలసినదిగా వేడుచున్నాము. దోర్బల శేషాద్రిశాస్త్రి, శ్రీరుసీ. కురుకూటి సుబ్బారావు, కళాధారి. వేదాంతకవి, కోటమూరి.

నూరవ నెంబరు, జరీ అంచులు, రకరకాల 3 అం॥ మొదలు 6 అం॥ వెడల్పు బోర్డర్లుగలవి. 5 x॥ మొదలు 9 x॥ల పొడవు గల చీరలు గ్యారంటీయైన రంగులతో గజం రు 2/8/- మొదలు రు 4/-ల వరకు గలవు. డిట్టో సిల్కు, జరీబోర్డర్లు గజం రూ॥ 3/8/- మొదలు రు 6 వరకు గలవు. ఒకసారి కొన్నచో వాటి నాణ్యము తెలియును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయుడు.

C. Lingi Chetty,
Sukravarpet St., Coimbatore.

శ్రీ మురళీకృష్ణాపిక్చర్, కర్నూలు వారి తెలుగు మహోజ్వలచిత్రం ఆర్య వైశ్యాభిమాత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ విశ్వరూపం త్వరలో మద్రాసునందు శ్రీయుత రావుబహద్దూరు T. భగవంతం గుప్తాగారు రిటైర్డు కలక్టరు & ఆర్యవైశ్యసభ ప్రధాన కార్యదర్శిగారి ఆధిపత్యంతో నిర్వహింపబడును. డైరక్టరు, కవి, శిల్పకళానిధి K. V. పానకాలరావు, మ్యూజికల్: మాస్టర్ వేణు. నటీనటులు: శ్రీమతి J. హనుమాయమ్మ: గుప్తా కన్యకా పాత్రధారి K. కనకవల్లి తాయారుగుప్తా కన్యక, P రాజేశ్వరి K. రత్నాబాయి P. లక్ష్మీనారాయణ భాగవతార్ I. శ్రీనివాసరావు B A. B.L., K. R. మోహనరావు M.V. రావు G. అంజనేయాచార్యులు, డాక్టరు D. S. నాగయ్య, B. V. రావుగార్లు.

నోటీసు

ఇందుమూలముగా సకల జనులకు తెలియచేయునదేమనగా నా తండ్రి వై. వరదరాజులు 1943 సంవత్సరం మే నెల 18 తేదిన కొందరు పెద్దరుసుమ్యాల యెదుట కొన్ని షరతులకు లోబడి కర్కుసాపునకు కట్టడమును మరియు యితర స్థిరచరాస్తులను నా స్వాధీనము చేసియున్నారు. గనుక 18-5-43 నుంచి సదరి "వై. వరదరాజులు అందు సస్సు" అను పేరు వుండు సర్కుసాపుకు నేను మేనేజింగుడైరెక్టరుగా వుంటూ వున్నాను.

18-5-43 లగాయతు నా యొక్కయు నా మైనర్ తమ్ముల యొక్కయు అనుమతి లేనిదే పై ఆస్తులను పూర్తిగానైనా, భాగములుగానైనా మా తండ్రిగారినుంచి కొన్నవారికి ఆయుకము వుంచుకొన్నవారికి యేవిధమైన హక్కువుండదు. మా తండ్రిగారిచే, యిదివరలో కర్మాగారములోని సామానులు మైసూరు 23-5-43 తేదిన యేలంచేయబడునని ప్రచురింపబడియుండినది. సదరు ప్రచురణ యింటుతో రద్దు అగుచున్నది.

వి. సుబ్రహ్మణ్యం, ఆదోని.

"లివరైట్"
పిల్లలకడుపులో బలిష్టాలు

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆషాఢ శు॥ షష్ఠి 1943 సం॥ జూలై 8 గురువారం

సూ॥ మ॥ తె 4-46 పూర్వాహ్ణ 1-26 వర్జ్యం రా 9-8 ల 10-51 కు.

శు॥ సప్తమి జూలై 9 శుక్రవారం

సూ॥ మ॥ తె 5-37 ఉత్తర 8-9 వర్జ్యం రా 11-59 ల 1-40 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి బుధవారము

హాక్కుగారి ఆరోపణ

మాజీ ప్రధాని ఫజల్ హాక్కుగారు తమ రాజీనామాకు కారణముల దెలుపుచు బెంగాలు శాసనసభయందు గావించిన ప్రకటన గవర్నరుపై కడుతీవ్ర మగు నారోపణలతో నిండియున్నది. నూతన రాజ్యాంగ చట్టముక్రింద, పార్లమెంటు ఈ దేశము నందలి రాష్ట్రములలో ప్రజాపరిపాలన నేర్పరుచుట కుద్దేశించెను. హాక్కుగారి ఆరోపణలు నిజమగునో. ప్రజాపరిపాలనను ప్రోత్సహించుటకు గవర్నరు కొసగబడిన అధికారము సన్నిటిని, సర్ హెర్బర్టు గారు, బెంగాలులో రాష్ట్రీయ స్వపరిపాలనను ధ్వంసమొనర్చుటకుపయోగించెను.

శాసనసభా మోదమునందిన మంత్రివర్గపు సలహా ప్రకారము పరిపాలించుట నూతన రాష్ట్రీయ రాజ్యాంగముయొక్క ప్రధాన లక్ష్యము. సర్ జాన్ హెర్బర్టు అందుకు విరుద్ధముగ, 'పరిపాలనా వ్యవహారములలో ప్రతిచిన్నవిషయమునను గూడ జోక్యము గల్గించుకొని మంత్రివర్గమున కష్టకరములు నుండె' నని యు రాజ్యాంగ చట్టనిబంధనల ప్రకారము 'గవర్నరున కధికారము లేదు: ప్రకటింపబడిన విషయములయందు గూడ జోక్యము గల్గించుకొని మంత్రివర్గమున కడ్డుదగులుచుండె' నని ఫజల్ హాక్కుగారు, ఆరోపించుటయెగాక, అందుకు కుప్పతెప్పలుగ నేక నిదర్శనముల నుదహరించిరి. ఇట్టి చర్యలకు హాక్కుగారు అసమ్మతిని దెలుపుటకు ప్రారంభించినతోడనే, అతని మంత్రి పదవి నుండి తొలగించి, ప్రతికూలపక్షముల నాపదవియందు నెలకొల్పుటకు, గవర్నరు సకల యత్నములను గావించె ననియు, తన పదవిని గూడ మరచి, ప్రతికూలపక్షములకు బలము చేకూర్చుటకు తన పలుకుబడి నంతను వినియోగించి ప్రయత్నించె ననియు గూడ హాక్కుగారు రారోపించుచున్నారు. వీని యన్నిటికంటెను గూడ గవర్నరు, అన్నిపక్షములను గల జాతీయమంత్రివర్గము నేర్పరుచుట కితరపక్షములకు నచ్చచెప్పుటకు మాత్రమే ఆ జాబు నుపయోగించుకొనెదనని వాగ్దాన మొసగ్చి రాజీనామా జాబుపై తనచే సంతకమును పెట్టించుకొనె ననియు పిమ్మట దానిని, తనను పదవినుండి తొలగించుట కుపయోగించె ననియు హాక్కుగారు గావించిన ఆరోపణ ఒజమైన యెడల సంతకంలేని అమానుష మగుచర్య యుండదు.

హాక్కుగారు గత ఆగస్టు 2-వ తేదీన వ్రాసిన జాబు నందు, గవర్నరును మందలించుచు అనేక అశాస్త్రీయ చర్యల కనేక నిదర్శనముల నొసగిరి. పోనా, పేనీ మొదలగు ప్రదేశములయందు, పోలీసు, సైనిక అత్యాచారముల గురించియు అమానుష చర్యల గురించియు అనేక నదంతులు వ్యాపించియున్నపుడు ఆ ప్రదేశములకు కరిగి, నిజానిజముల స్వయముగ దెలిసికొనుటకు తానొనర్చిన ప్రయత్నములకు గూడ గవర్నరు అడ్డుదగిలెనని హాక్కుగారు వెల్లడించిరి. మిడ్నపూరు నందు జరిగిన దారుణ చర్యల గురించి విచారణ జరిపించుటకు శాసనసభలో ఫజల్ హాక్కుగారు వాగ్దాన మొనర్చినపుడు, గవర్నరాతనికి వ్రాసిన లేఖయొక్క ధోరణిని గమనించిన యెడల, హాక్కుగారి ఆరోపణలయందతిశయోక్తు లుండు నని తలంచుట కవకాశము గనుపింపదు. మిడ్నపూరు అత్యాచారముల గురించి విచారణ జరిపించుటను గవర్నరు తీవ్రముగ ప్రతిఘటించుటయె గాక తన అనుమతి లేనిది హాక్కుగారి వాగ్దాన మొనర్చుటకు గూడ అధికారము లేదని హెచ్చరించెను. ఈ విషయమున హాక్కుగారు గవర్నరు దుడుకుతనమునకు తగిన సమాధాన మొసగిన విషయము నిజమే. కాని, కొలదిరోజులలోనే హాక్కుగారు ప్రధానమంత్రి పదవినుండి తొలగింపబడిరి. మిడ్నపూరు అత్యాచారముల గురించి విచారణ జరుగనే లేదు. దీనినిబట్టి, ఎమెరీ మంత్రి ప్రకటనమున కలతకును చాటుచున్న రాష్ట్రీయ స్వపరిపాలనా రాజ్యాంగ మెంత బూటకమో వెల్లడి గాగలదు. రాజ్యాంగ చట్టము నంతను ఖండించి గవర్నరీ విధముగ విరాటకుశముగ వ్యవహరించుచుండ దిక్కులేకుండ నున్నది. ఇట్టి స్థితిలో రాజ్యాంగ చట్టము నందు ప్రజలకేమాత్రము విశ్వాసమేర్పడవలె నన్నను, బ్రిటిషు ప్రభుత్వము, హాక్కుగారు గవర్నరుపై గావించిన ఆరోపణల గురించి బహిరంగముగ విచారణ జరిపించి తగుచర్య దీసుకొనవలసి యున్నది. సర్ జాన్ హెర్బర్టు గారు తన ప్రవర్తన నిర్దుష్టమైన దని ప్రపంచమునకు బుజువుచేసుకొనుటకు, తానుగూడ ఇట్టి విచారణ కోరుటుచితము.

శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ కేసువిచారణ

లాహోరు, జూలై 6:— రాజా నరేంద్రనాథుగారి కుమార్తెయైన శ్రీమతి రామేశ్వరీ నెహ్రూగారు ఉత్తరపు పుల్లఖీంచి ఒక సభకువెళ్లినందుకు అనుమోద పోలీసువారు తెచ్చినకేసులో షష్టుక్లాసు మేజస్ట్రేటు యీ వారి లాహోరులో స్త్రీల చెరసాలలో విచారణను ప్రారంభించారు. లాహోరు హైకోర్టు న్యాయవాదిసంఘంవారి ప్రతినిధియైన నాగపుచంపు పండితుగారినివిచారణజరుగుచున్న గదిలోనికి రానిచ్చారు గాని పత్రికల విలేఖరుల నెవరినిన్నీ రానియ్యలేదు. ఈకేసులో విచారణను నేను రహస్యంగా జరపదలేదు. ఈ గది చాలాచిన్నది. అందువల్ల స్థలంలేదు గనకనే విలేఖరులను రానీయడానికి వీలులేక పోయింది అని మేజస్ట్రేటు విలేఖరులతో చెప్పారు. ఫిర్యాదీల తరుపు అవసరము యీవారే సాక్ష్యమిచ్చారు. డి. ర. చట్టం 26 వ నిబంధన కింద మేజస్ట్రేటు నెహ్రూ సతిగారిమీద నిర్బంధాపనచేశారు. తాను నిర్దోషినని ఆమె చెప్పింది. ఎల్లుండి మళ్లీ విచారణ జరుగుతుంది.

రాయలసీమ ప్రజాప్రతినిధిసంఘం-మరికొన్ని వేర్లు

కాశీ, జూలై 6:— మహారాజ కుమార్ సర్ విజయానాథు ఆంధ్రమహాసభాధ్యక్షులు యిట్లువ్రాయుచున్నారు:— రాయలసీమ కరవు ప్రతినిధిసభా యను సంఘమునందు మీ దినపత్రికపేర్లు ఎట్లో పొరబాటున వదలిపోయినందుకు విచారించుచున్నాను. ఈ దినపత్రికలనుకూడ సదరు సంఘంలో చేర్చవలెను:—

నంటూరు- శ్రీ. గొరకపాటి వేమనూధి వర్మగారు సుచరాను- నార్ల వెంకటేశ్వరరావుగారు, శ్రీమతి తుక్కిశ్రీ లక్ష్మీపతిగారు.

నైరృతి పసిఫిక్

న్యూజార్జియావద్ద నౌకాయుద్ధం

అమెరికనులతన్న జపానువారి కెక్కువ నష్టము

అమెరికా నౌకాదళ శాఖామాత్యుని ప్రకటన

వాషింగటను, జూలై 6:— సాలమనులలో న్యూజార్జియా కుత్తరమున 8 మైళ్ల విస్తీర్ణము కల కూలా సముద్రమున ప్రారంభమైన నౌకాయుద్ధ మింకను పూర్తికాలేదు. ఉభయులపక్షమునను చాలా యుద్ధనౌకలు పాల్గొనినట్లు అధికారకీర్తి సమాచారము తెలిసినది. న్యూజార్జియా లో బిలా బైరోకో అను స్థలములపై ఫిరంగి గుండ్లు ప్రేల్చుచుండగా జపాను యుద్ధనౌకలు అడ్డుపెట్టుటవల్ల ఈ నౌకాయుద్ధము సంప్రాప్తమై యుండును.

అమెరికా మంత్రి ప్రకటన

ఈ యుద్ధములో జపానువారికి తీవ్రనష్టము కలిగినట్లు అమెరికా సంయుక్త రాష్ట్ర నౌకాదళ శాఖామాత్యులగు నాక్సు గారు వెల్లడించిరి. మరెట్టి వివరములను వారు ఎరిగించలేదు.

అమెరికను యుద్ధనౌకలు ఫిరంగిగుండు ప్రయోగించునపుడు బిలా బైరోకోలవిూద కొటలీనా మిత్రవిమానములు బాంబులు జేసెను. తత్ఫలితముగా చాలా మంట లంటుకున్నవైనవి.

జపానువారి కెక్కువనష్టము

"నౌకాయుద్ధమున స్ట్రాంగు అను అమెరికను డిస్ట్రాయరు జపాను జలాంతర్గామి వేసిన టార్పెడో తగిలి మునిగిపోయెను. అమెరికను యుద్ధనౌకలకు కొంతనష్టము కలిగినది. కాని అంతకన్నను జపాను యుద్ధనౌకలకు కలిగిన నష్టము ఎక్కువ" అని అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకాదళశాఖవారు ప్రకటన చేసిరి.

నౌకాయుద్ధము విజయమునకు దగ్గరదాది

జపాను నౌకాదళమును యుద్ధములో దిమి దానిని నాశనము చేసినన, తమ కిష్టమువచ్చిన దీవికి నౌకలపైన తమ సేనలరాటంకముగా నడపవచ్చును. ఒళ్ళొక్క దీవిగా పట్టుకొనవలసిన అవసరముంటేను. అమెరికను లీదృష్టితోనే యుద్ధము సాగించుచున్నారు.

న్యూజార్జియా ఉపద్వీపము

సూలాసముద్రశాఖలో నౌకాయుద్ధములు అమెరికనుల విజయమందిన, న్యూజార్జియాలోని ముండావిమానాశ్రయమును వశము చేసికొనుట సులభము. న్యూజార్జియా దక్షిణ పశ్చిమ ప్రవేశార్గళము మిత్రమండలి ఆధీనమున నున్నవి. నౌకాబలియుపలిలంగా లంబంగా రాయుండా సప్లయి మార్గము మిత్రసేనలు భేదించగలవు. సప్లయిలు లేకుండా లొంగిపోక తప్పదు. న్యూజార్జియా సంపూర్ణముగా మిత్రబలముల స్వాధీనమునకు వచ్చును.

ఉభయ నౌకాదళములకు సమాయత్తముగా నున్న విమానదళములుగూడ ఘోరముగ కష్టిల పడెను. అందువల్ల కలిగిన ఫలితములను ఇంకను వెలువడలేదు.

న్యూజార్జియా ప్రక్కదీవులు

న్యూజార్జియా ప్రక్కనున్న వాంసునా దీవిని మిత్రసేనలాక్రమించుట పూర్తియైనది అమెరికను ఆక్రమణములోనున్న రెండోవో పెకి 40 క్రమవిమానములు వచ్చెను. వాటిలో రెండు కూలినవి. సాలమను యుద్ధమునకు రెండోవో స్వాధీనము చాలా ఉపకరించును.

న్యూగినీ

న్యూగినీలో సేలమీద యుద్ధములేదు. సాలామువా కోబియాటముల మీద విమానదాడులు మాత్రము జరిగినవి.

165 జపాను విమానాల నష్టము

న్యూగినీ సాలమనులలో మిత్రమండలి ఇటీవల యుద్ధము ప్రారంభించి నప్పటి నుండి 165 జపాను విమానములు నాశనమైనవి. మిత్ర నష్టము 31 విమానములు మాత్రమే.

తాటిబెల్లం వృత్తోద్యోగి నియామకం

మదరాసు, జూలై 7:— తాటిబెల్లం ఉత్పత్తి యొక్కవృద్ధియుటకు గూర్చి తగువర్య తీసుకొన మూడు నెలల వరకు స్పెషలు ఆఫీసరుగ ఎక్సైజు ఇన్స్పెక్టరు ఎస్. నాగభూషణంగారిని (నర్సాపూరు సర్కిలు) ప్రభుత్వవారు నియమించిరి.

కె. వరదాచారిగారి నిదుపలు

శ్రీ కె. వరదాచారిగారు ఎం. ఎల్. ఎ. (చిత్తూరు) వేలూరు జెయిలునుండి అనారోగ్యముగ నుండుటచే విడుదలచేయబడిరి.

మణిలాల్ గాంధిమీద పరువునష్టమునకు కేసు

2000 పౌనులు నష్టపరిహారం

దర్బను, జూలై 6:— దర్బను నగరంనుంచి ఇండియను ఒపినియను అనే పత్రిక వెలువడుతూవుంది. గాంధి మనోత్కుమారుడైన మణిలాలు మోహనదాసు గాంధిగారు దీనికి యజమాని. "ట్రాన్సువాలు మడిలం" "ట్రాన్సువాలు యిండియను కాంగ్రెసు ఎన్నికలు" అనే శీర్షికలగల 2 వ్యాసాలను యీ పత్రికలో వరుసగా 1948 జనవరి 22, 29 తేదీలలో ప్రకటించారు. ఇందువల్ల తనకు పరువునష్టం కలిగింది. గనక మణిలాలుగారు తనకు నష్టపరిహారం కింద 2000 పౌనులు యిచ్చేలా సుప్రీం కోర్టులో కేసుచేశారు. నాటాగారి పక్షమున ప్రభుత్వ న్యాయవాది వాదించాడు. మణిలాలుగారు స్వయంగానే వాదించారు. విచారణ జరుగుతూవుంది.

దక్షిణాఫ్రికా భారతీయసంఘం యేర్పాటు

కేపుటవును, జూలై 6:— ఈవారం కేపుటవునులో కేపు భారతీయ సంఘం కార్యనిర్వాహకవర్గంవారిసభ జరిగింది. "ట్రాన్సువాలులోవున్న ట్రాన్సువాలు జాతీయసంఘంవారున్ను, నెటాలులోవున్న నెటాలు భారతీయసంఘంవారున్ను ట్రాన్సువాలులోను నెటాలులోనువున్ను యితర స్వతంత్ర భారతీయ సంఘాలవారున్ను కలసి దక్షిణాఫ్రికా భారతీయసంఘము అనే పేరుతో ఒకసంఘమును యేర్పరచవలెను. దక్షిణాఫ్రికాయూనియనులో యూరోపియనులు తప్ప తక్కిన అన్నిజాతులవారున్ను యేర్పరిచిన సంఘాలతో దక్షిణాఫ్రికా భారతీయ సంఘంవారు కలసి పనిచేయడానికి వీలవుతుందా? అనే విషయమును తెలుసుకొనేందుకు త్వరలోనే యీ సంఘంవారొక సమావేశము జరపవలెను అనే తీర్మానం కేపు భా. సంఘం కార్యనిర్వాహకవర్గం వారి సభలో ఆమోదింపబడెను.

మున్షి ప్రకటన

(1-వ పేజి తరువాయి)

గల స్వల్ప శక్తిసామర్థ్యములను, పలుకరుబడినివాడు ఉపయోగింపవలసి యున్నది. గాంధిగారు తిరిగి దేశనాయకత్వము వహింపగల సమయము వచ్చినప్పుడు, కొలమునకన్న ప్రతీక్షింపక, తమ అభిప్రాయముల సమర్థించియు, శక్తిసామర్థ్యముల ననుసరించియు దేశసేవ చేసినవారి నేమియు ననడని నిశ్చయముగా చెప్పగలను.

జాతీయవాదు లందరు సమావేశము కావలెను

కావున జాతీయవాదులను నాయుకులందరు సమావేశమై ముందున్న అతిక్లిష్టకాలములో ప్రజలకు ఆధైర్యము, నిరుత్సాహము కలుగకుండచేయుటవసరము. ఏమియును చేయు వీలులేదను భావముచే కర్తవ్యములను మానరాదు. ప్రయత్నములన్నియు విఫలమైనందున చేతనులో నిరాశ వ్యాపించియున్నది. ఇట్టిస్థితినుండి మనము దేశమును రక్షింపవలెను.

కాళ్ళక్రమము మార్చవలసివచ్చుట

ఇందువల్ల ప్రస్తుత నిర్మాణకార్యక్రమము మార్చవలసిన అవసరము కలుగవచ్చును. 1923, 1932 సం॥ రములలో మనము ప్రారంభించియుండిన చిన్న ఉద్యమములను మరల నిప్పుడు ప్రారంభింపవలసిన అవసరముగూడ కలుగవచ్చును. ఇట్టి ప్రయత్నముల ఫలితముగా 1934 సం॥లో స్థాపింపబడిన స్వరాజ్యపార్టీ వంటి సంస్థగూడ ఏర్పడవచ్చును. ప్రపంచమంతటను కష్టస్థితియున్నది. ఇందువల్ల మన దేశములో గూడ నీతినియమములు మాటి మాటికి మారుచుండును. ఈ మార్పులకు అనుగుణముగా మనము కార్యక్రమములను మార్చుకొనుట లజ్జాస్పదమైన విషయమనిగాని, అవమానకరమనిగాని తలపరాదు. ఈ ప్రయత్నములవల్ల జాతీయవాదుల అభిప్రాయమును ప్రకటించు సంస్థ యేర్పడినను మనకు చాలా ప్రయోజనకరముగా నుండును.

యుద్ధ భయము

మరి యొక భయము గూడ దేశమున కేర్పడియున్నది. త్వరలో భారతదేశము నందలి బ్రిటిషు అమెరికను సేనలకును, బర్మాయందలి జపాను సైన్యములకును సంఘర్షణ కలుగనున్నది అప్పుడు, యుద్ధం మూలకంగా దేశమునందలి శాంతిభద్రతలకు తీవ్రమగుభంగము వాటిల్లును సైన్యముల సంఘర్షణ మూలకంగా నేర్పడు పరిస్థితులను మనము తల జంట్రుకు వాసియైనకు నూర్పు గలిగియుండము. కాని ప్రజలలో కట్టుబాట్లుచేసి, మనదేశ సరిహద్దున జరుగుచున్న యుద్ధంమూలకంగా దేశమునకు నుపయోగము వాటిల్లకుండ చేయవచ్చును. ఏమియు చేయకుండు ప్రస్తుతపద్ధతికంటె భిన్నమగు మార్గములద్వారా స్థితిగతులను చక్కదేయ ప్రయత్నింపనిచో, ముందు కష్టములు వెరసాలు వెలుపలనున్న వారిని కుమింపరు.

హాక్-గవర్నరు ఉత్తర ప్రత్యుత్తరాలు

(4-వ పేజి తరువాయి)

కోరుచున్నాను. అట్టి సైన్యమును ఏర్పాటు చేయవలెనని ప్రజలు పట్టుదలగా కోరుచున్నారు. అట్టిది సాధ్యంకాదని మీరెన్ని సాకులు చెప్పినను ప్రజలు సమాధానపడరు.

మీరు శాసనబద్ధమైన గవర్నరుగా మీరు చలాయించవలెనేగాని ప్రభుత్వోద్యోగులచేతి కీలుబొమ్మవలె మారు పలికించెడి ప్రభువుగా వ్యవహరింపరాదు. మీరు ఏ రాజకీయపక్షము తరపునను చేరరాదు. ఈ రాష్ట్రంలో రాష్ట్రీయ ప్రజాప్రతినిధి ప్రభుత్వం స్వతంత్రంగా సాగేటట్లు మీరు చూడాలిగాని, మీరే నిరంకుశాధికారం చలాయించి ఇండియా ఆక్టులోని 93 సెక్షనుప్రకారంగా ప్రభుత్వ చక్రం తిప్పుతూ ఉండకూడదు.

గవర్నరు జవాబు యివ్వలేదు

నీ ఉత్తరం చదువుకొన్న తర్వాత 2-8-42 తేదీగల యీ ఉత్తరానికి గవర్నరు జవాబు యివ్వలేదు. నేను గవర్నరును కలిసికొన్నప్పుడు కూడా, మా ఏకాంత సంభాషణలలో కూడా, నేను వ్రాసిన ఉత్తరములోని విషయములను గూర్చి గవర్నరు ప్రస్తావించి యుండలేదు. నేను వ్రాసిన విషయములకై గవర్నరుకు నా మీద అయిష్టగానే ఉండినప్పటికి, నేను వ్రాసిన విషయాలకు నాకు జవాబు యివ్వలేదు.

ఫజలులహాక్కును అధికారపదవినుండి తొలగించుటకై చేసికొన్న ఏర్పాటు

డా॥ శ్యామప్రసాదు ముఖర్జీగారి సందర్భకారణములవల్ల రాజీనామా యిచ్చియుండేటో ఆవిషయములనుగూర్చి ఫిబ్రవరి 12 తేదిని ముఖర్జీగారు శాసనసభలో చేసిన ప్రకటనతో సంబంధము లేదని నేనన్నాను (హాక్కుగారున్నూ) నా సహచరులైన యితరమంత్రులున్నూ తెలియజేయవలసినదిగా కోరబడితిమి. బెంగాలు గవర్నరు రాజ్యాంగ చట్టసమ్మతముగానే వ్యవహరిస్తున్నాడని బాహాటంగా నే నొకప్రకటన చేయవలెననికూడా కోరిరి. గవర్నరు చేసిన వ్యవహారచర్యలు సమంజసమైనవే యని సమర్థించవలసినదిగా కోరబడెను. ముఖర్జీగారు చెప్పినదంతా ఖండింపజాలనని నేను చెప్పియుంటిని. ముఖర్జీగారు చెప్పిన విషయాలలో అనేకము నేను ఆమోదిస్తున్నాను. కాబట్టి ఖండించజాలకపోతిని. సభలోని యూరోపియనుసభ్యవర్గమునకు నామీద చాలా ఆగ్రహం కలిగింది. నా ప్రతికక్షులైన యితర రాజకీయ పక్షములవారును, యూరోపియనుసభ్యులను పెద్ద ప్రభుత్వోద్యోగులును కలిసి నన్ను యీ ప్రధానమంత్రి పదవినుండి తొలగించుటకు ఒక ఒడంబడిక గావించుకొనిరి.

మిడ్నపూరు వ్యవహారాలు:- సంజాయిషీ యివ్వవలసినదని గవర్నరు కోరుట

మిడ్నపూరు వ్యవహారములను గూర్చి ఒక జనూరు తీర్మానం శాసనసభలో ప్రవేశపెట్టబడెను. మిడ్నపూరు వ్యవహార పరిస్థితులను గూర్చి విచారణ చేయుటకై ఒక కమిటీని ఏర్పాటు చేయవలెనని శాసనసభలోని యూరోపియను పార్టీవారు తప్ప మిగిలిన అన్ని పక్షములవారును కోరిరి. మిడ్నపూరు వ్యవహారములలో చాలా పెద్ద ప్రభుత్వోద్యోగులమీదనే నిందారోపణలు చేయబడినందున, నిందలు మోపినవారు అట్టి ఆరోపణలను బుజువు చేయవలసినదిగా సవాలుచేయుట అవసరమై యుండెను. అందువల్ల కమిటీ ఏర్పాటుకు నేనంగీకరించితిని. అప్పుడు గవర్నరు ఫిబ్రవరి 15 తేదీని నాకు యీ క్రిందిరీతిగా వ్రాసెను:—

క్రిందటిసారి మనమిద్దరమూ మాట్లాడియుండినప్పుడు మిడ్నపూరు వ్యవహారంలో మీరు నాతో కొన్ని విషయములు చెప్పియుండిరి. కాని, నేను శాసనసభలో మీతో అదనపు అధికారులు చర్యలనుగూర్చి విచారణచేయుటకై కమిటీని ఏర్పాటుచేయవలెనని చెప్పియుండిరి. మీరు నాతో చెప్పిన మాటలనుబట్టి చూస్తే యీ విధంగా మీరు శాసనసభలో అంటారని నేను అనుకోలేదు. ఇటువంటి వ్యవహారంలో నేను నాకుగల సాంత అధికార స్వాతంత్ర్యములను చలాయించవలసి యున్నది. ఇట్టి వ్యవహారంలో పబ్లికు విచారణచేయడం వాంఛనీయంకాదు. ప్రభుత్వ నిర్ణయంగా మీరు శాసనసభలో ఆరీతిగా నాతో సంప్రతించకుండా యెందుచేత ప్రకటించారో, రేపు నాకు సంజాయిషీ చెప్పగోరుచున్నాను. అందుకొరకై రేపు నాతో మాట్లాడ గోరుచున్నాను.

ఇట్లు,
జే. యే. హెర్బర్టు.

ఆహారధాన్యముల కంట్రోలు ఆర్డరు

కలకత్తా, జూలై 6:— 150 బస్తాలబియ్యము తమకు కావలెనని ఆహారధాన్యముల కంట్రోలు ఆర్డరు ననుసరించి ప్రభుత్వోద్యోగియులు ఒక వర్తకుని కోరిరి. ఆవర్తకుడు కలకత్తా హైకోర్టులో దరఖాస్తు పెట్టగా, రీజనల్, జాయింటు రీజనల్ సివిల్‌సప్లయికంట్రోలర్లు ఉత్తరులెందుకు రద్దుచేయకూడదో తెలుపవలసిన దని న్యా॥ అమీరాలీగారు సదరు అధికారులకు 'రూలు' జారీచేసిరి. దరఖాస్తు పరిష్కారమగువరకు ఈ అధికారులను వీరి క్రిందివారును, వీరి ఏజంట్లును సరుకును తీసికొని వెళ్ళరాదని గూడ న్యాయమూర్తి తాత్కాలిక ఇంజంక్షను గావించెను.

దరఖాస్తుదారు న్యాయవాదివాదము

ఆహారధాన్యముల కంట్రోలు ఆర్డరు ఇండియా ప్రభుత్వ శాసనమునకు విరుద్ధమనియు, అక్రమమైనదనియు, న్యాయవిరుద్ధమైనదనియు దరఖాస్తుదారు న్యాయవాది చెప్పెను. లైసెన్సులు పొందవలెనని కోరు ఉత్తరువుగూడ అక్రమము, న్యాయవిరుద్ధమని న్యాయవాది వాదించెను. లైసెన్సు పొందనందుకు దరఖాస్తుదారును శిక్షించునుద్దేశముతో డిఫెన్సు రూల్సునందలి 75 రూలు ననుసరించి ఈ ధాన్యమును తీసికొనుటకు ప్రభుత్వోద్యోగులు ఉత్తరువు గావించిరనియు, ఇట్లు చేయు నధికారము వారికి లేదనియు, న్యాయశాస్త్రరీత్యా ఒసంగబడిన అధికారములను ఉద్యోగులు దుర్వినియోగము చేసిరనియు న్యాయవాది చెప్పెను.

"అమర్యాదగా మాట్లాడకండి"

అందుకు ఫిబ్రవరి 16 వ తేదీని నేను గవర్నరుకు యీ క్రింది రీతిగా వ్రాసినాను.

"15-2-43 వ తేదీ గల మీ ఉత్తరమునకు నే నిది జవాబుగా వ్రాయుచున్నాను. గవర్నమెంటువారి నిర్ణయముగా మీరు భావించుచున్నట్టి ఏర్పాటును నేను సభలో ప్రకటించుటకు పూర్వము మీతో సంప్రతించనందుకు నేను మీకు యివ్వవలసిన సంజాయిషీ ఏమీ లేదు. కాని, మీరు నాకువ్రాసిన ఉత్తరములో ఉపయోగించి నటువంటి మర్యాదలోపమైన భాషకు మన యిద్దరికీ మధ్య జరిగే ఉత్తరాలలో ప్రయోగించవద్దని మీకు సౌమ్యంగా ఒక హెచ్చరిక చేస్తున్నాను.

క్రిందటి పర్యాయం నేను మీతో మాట్లాడియుండినప్పుడు మిడ్నపూరు వ్యవహారాలలో విచారణ జరగవలసిన అవసరంలేదనే అభిప్రాయమును నేను మీకు తెలియజేసియుండలేదు. ఆవాడు మనము మాట్లాడినది. 15 లేక 20 నిమిషములకాలమే. ఆ సంభాషణలో మిడ్నపూరునుగూర్చి 5 నిమిషాలకంటె ఎక్కువకాలం ప్రస్తావించలేదు. గత 5 మాసాలలోను నేను మొదటిసారిగా మిడ్నపూరు పోయియుంటిని. అక్కడ 6 గంటలసేపు మాత్రమే యుంటిని. రెండు మూడు గ్రామాలు మాత్రమే చూచితిని. అక్కడ కొందరు స్త్రీలకు మానభంగము జరిగెనని చెప్పబడెను. ఈ విషయము లన్నియు నిజమో అబద్ధమో చెప్పలేమనియు సరియైన పరియాప్తి జరుగలేదనియు నేను మీతో చెప్పితిని. కనుక మిడ్నపూరు వ్యవహారాలను గూర్చి నేను మీకు ఏమిన్నీ నివేదింపజాలకపోతిని. అటటి ప్రభుత్వోద్యోగుల రిపోర్టు ఏమిటో, నాకు నివేదించవలసినదని హోం డిపార్టుమెంటు ఉద్యోగులను నేను అడిగితిని. కాని వారు నాకు ఏమిన్నీ రిపోర్టుయివ్వలేదు. నిన్న శాసనసభలో చర్చజరుగుచుండగా ఒక చిన్నకాగితముక్కమాత్రము నాకు అందజేయబడెను. అంతకుమించి నాకు సర్కారు అధికారులవల్ల యివ్వబడిన రిపోర్టు ఏమిన్నీ లేదు.

గవర్నమెంటుకంటె భిన్నమైనటువంటి మంత్రివర్గము ఒక కమిటీని ఏర్పాటుచేయుటకు అంగీకరించెను. పబ్లికు ఉద్యోగుల మీద ఆరోపింపబడిన నిందలు చాలాతీవ్రమైనవి. అందువల్ల ఆ విషయమై కమిటీ విచారణజరుగవలెనని తీర్మానింపబడెను. కాబట్టి మీయొక్క ప్రత్యేకాధికార స్వాతంత్ర్యములను మీరు చలాయించే సందర్భములోకూడా మంత్రివర్గము మీకు సలహా యివ్వడం మీ ప్రత్యేకాధికారముల చలాయింపుకు అవసరమని మీరు గ్రహించవలెను.

మీరువ్రాసిన ఉత్తరమునుబట్టి చూడగా కమిటీ విచారణకు మీరు సమ్మతించుటలేదని వ్యక్తమవుతోంది. నిన్న నేను శాసనసభలో చెప్పిన విషయములు గవర్నమెంటుయొక్క నిర్ణయంగ

చీరాలలో రిజర్వుపోలీసు

లూటీభయం తొలగించుటకు

చీరాల, జూలై 4:—

మొన్న గుంటూరునుండి ఇచ్చటకు ప్రజల్ని పోలీసుబలములు వచ్చినవి గ్రామముల తొలగాలుగా గాయుచున్నారు. చీరాల పేరాల వర్తకులు తెనాలి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు గారిని సందర్శించి గ్రామములో లూటీభయం తొలగేదనియు తగిన బందోబస్తు చేయుమనికోరిరి. సూపరింటెండెంటు గారు ప్రజాశాంతికి బలయుపయోగములు గావించెదననియు కాని ప్రజలు వర్తకులు పోలీసు వారికి తదితర అధికారులకు సహకరించవలయుననియు కోరిరి. (స్వ. వి)

జూలై, 4:— ఈ వూరి గర్ల్ స్కూలులో మొన్న పేరాల కాపరస్తులు (ఆంధ్ర రత్న శిష్యులు) పేరాల నాగేశ్వరరావుగారి కుమార్తెకు 12 సం॥ బాలుడు చి॥ రాధాకృష్ణమూర్తిచే పార్వతీ కళ్యాణము హరికథా కాలక్షేపము గావింపబడెను. (స్వ. వి.)

తాకినాడవర్తకులు జూమీనువై విడుదల

కాకినాడ, జూలై 4:—

శ్రీ పట్టిపల్లి సత్యానందీ వర్తకుడు, శ్రీ సుబ్బారావు వర్తకుని సమస్తాన్ గార్లను జామీనువై నిన్నటితో జూన్ విడుదలచేయుటకు కాకినాడ సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు గారు వుత్తరువులు జారీచేసిరి. పై వారికి వద్దరగా 1000 రూ॥ చొప్పున జామీనులు కోరికి యుండ పోలీసువారు సత్వరం విడుదల చేయుమని కోరిరి.

రూపాయికి చిల్లర యిచ్చుటకు మారకము పుచ్చుకొనందున అరెస్టు చేయబడిన శ్రీ కె. మరిదయ్య, కురి ముస్తఫ లను కూడ జామీనువై విడిచిపెట్టిరి. (స్వ. వి.)

రాజమండ్రిలో సర్ విజయానన్దానికి ఏర్పాటులు

రాజమహేంద్రవరం, జూలై 4:

ఆంధ్రమహాసభాధ్యక్షులగు సర్ విజయానందగారు రాజమహేంద్రవర పట్టణము జూలై 14 వ తేదిని విచ్చేయుదురని తెలియుచున్నది. వీరికి ఘనమగు స్వాగత మొసంగుటకు, యీ సందర్భమున తగిన ఏర్పాటులు చేయుటకు జూలై 4 వ తేది సాయంకాలం తిరుపతిరాయ కాంగ్రెసు భవనములో పౌరులసభ శ్రీ అరవ వెంకటస్వామి గారి అధ్యక్షతను జరిగెను.

ఈ సందర్భమున శ్రీయుతులగు అనగాని నారాయణమూర్తిగారు అధ్యక్షులుగను, డాక్టరు కె. యల్. నరసింహారావు, కొరిమిరి పర్వతలింగంగార్లు సంయుక్త కార్యదర్శులుగను, అడ్డాల వెంకటస్వామి కాపు కోశాధిపతిగను గల సన్నాహసంఘ మొకటి ఏర్పాటు చేయబడెను.

ఈ సందర్భమున రాయలసీమ ప్రముఖులకు పాన్పు వసూలుచేసి సర్ విజయానందగారికి వర్షు యిచ్చుటకుకూడ పభివారు తీర్మానించిరి. (స్వ. వి.)

గుంటూరు

గుంటూరు, జూలై 5:—

19 వ తేదీ సర్ విజయానందగారు గుంటూరుకు విచ్చేసే సందర్భములో వారికి గొప్ప స్వాగతమివ్వనదిని నిన్న జరిగిన గుంటూరు జిల్లా ఆంధ్రమహాసభ కార్యవర్గసభలో తీర్మానింపబడెను.

శ్రీయుతులు అరవపల్లి వెంకటరావు ఆహ్వానసంఘాధ్యక్షులుగను, శ్రీయుతులు పంగులూరి శేషతత్వరాయి, చిన్నమనేని సూర్యనారాయణ, నిర్మల్ కర్ రామారావు, రత్తయ్య, డాక్టరు మారేమండ రామారావు, ఉపాధ్యక్షులుగాను, శ్రీయుతులు పాత్తూరి వెంకటప్పయ్యపంతులు, పిడుగురి అప్పయ్య, శంకా పూర్ణచంద్రరావు, కార్యదర్శులుగాను నియమింపబడ్డారు.

గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ

గుంటూరు, జూలై 5:—

గుంటూరు జిల్లా ఆంధ్రమహాసభ కార్యనిర్వాహకవర్గపు సమావేశము నిన్న సాయంకాలము గుంటూరులో జరుపబడెను. గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ ఈ పట్టణములో శ్రీయుత కోడూరి లక్ష్మీపతి (ఆంధ్రమహాసభ సంయుక్త కార్యదర్శి) గారి అధ్యక్షతక్రింద జరుపవలెనని తీర్మానించిరి.

శ్రీయుతులు వింజమూరి భావనారాయణ (ఆంధ్రమహాసభ స్థాపకులలో నొకరు) వి. పి. హౌస్. జాతీయార్థ అకాలమరణమునకు తమ హృదయపూర్వక సంతాపమును తెలుపుచు తీర్మానము ఆమోదించిరి (స్వ. వి.)

నూ బు ధ ర లు

నూతనకంట్రోలు ధరల్లో, గుంటూరులో బట్టలు గతవారమునుండి చౌకగా అమ్మబడుచున్నవి.

గుంటూరు పట్టణమునకు 3 లక్షల గజము ప్లాండెడ్ బట్టల కేటాయింపులో రాగలదని యూహించి తెలియుచున్నది. (స్వ. వి.)

కరువు నివారణ

బళ్ళారిలో గవర్నరు వాగ్దానం

బళ్ళారి, జూలై 6:—

మద్రాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు నిన్న సాయంత్రం రాయల్ థియేటరులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ ఆహారపదార్థాల కొరత, కరువు నివారణకు తన చేతుల్లో ఉన్నదంతా చేస్తానని వాగ్దానంచేశారు.

వీరులపెంట ఊరేగింపుతో గవర్నరు సభకు వచ్చారు. శ్రీ టి. కృష్ణమూర్తిగారు జిల్లా యుద్ధసంఘ నివేదికను సమర్పించారు. శ్రీ మంగారి వెంకటస్వామి యుద్ధయత్నానికి ప్రజలు సహాయము చేస్తారన్నారు. కలెక్టరు ఐ. యం. ఫ్రేజరు గారు ప్రజల తరఫున గవర్నరుకు రూ. 1,33,000 యుద్ధ నిధి సమర్పించారు.

సర్ ఆర్థర్ హోప్ గారు జిల్లా యుద్ధ సంఘాన్ని ప్రజలను యుద్ధసహాయానికి అభినందించారు. ప్రజలు పంటలు లేక, ఆహారపదార్థాలు లేక చాలా కష్టపడుతున్నారనీ వారందరికీ తమ హృదయపూర్వక సానుభూతిని తెలుపుచున్నామనీ అన్నారు. యీ ఇబ్బందికి తొలగింపు కరువు నివారణకు, ఆహారపదార్థాల కొరతలేకుండా చెయ్యటానికి గవర్నరుగారు తమ అధికారంలో ఉన్నదంతా చేస్తామన్నారు. రాజప్రతినిధి అధ్యక్షతను జరుగు సభలో ఇందుకు కొన్ని నివారణమార్గములు తప్పక ఆలోచించబడతగలవు. అన్నారు. తెరుగాత యుద్ధాన్ని గూర్చి ముచ్చటించారాక సభ ముగిసింది. చి॥ చి॥ శ్రీ టి. రాఘవ గవర్నరు ఉపన్యాసాన్ని తెలుగులోకి తర్జుమా చేసారు. గత రాత్రి బళ్ళారిజిల్లా మొత్తంగా రింగుల్లో చిందు నడిచారు. తొలివరణం బాగుండకపోవటంవల్ల కనుక కార్యక్రమం నిరవధికంగా వాయిదా వేయబడినది. ఇవాళ ఉదయము మద్రాసు వెళ్లిపోయారు.

వీరవల్లి తాలూకాలో బియ్యంసప్లయి

చిల్లరకై ప్రజల అగవాట్లు

చోడవరం, జూలై 4.—

చోడవరం గ్రామంలోని పెద్ద వర్తకులు శ్రీ బ్రహ్మరెడ్డి నెల నుండియు మేలూర్కాని, గవర్నమెంటువారిచే నిర్ణయింపబడిన డిపోలుగా చేసియుండుటచేత యీ తాలూకాకు మార్చి నెలనుండియు నెల 1 కి 14,400 మణుగుల బియ్యం తాడేపల్లిగూడెంలోని గ్రెయిన్ పర్చేజింగు ఆఫీసరుగారు ఖరీదు చేయగా ఇక్కడ చేరుచున్నవి. వర్తకపట్నం డివిజనల్ ఆఫీసరుగారిచే చిల్లరవర్తకులుగా రిజిష్టరు చేయబడినవారికి ఈ పదుకు, గ్రామవాసికి గా, మే నెల మధ్య భాగమునుండియూ, సప్లయిరౌచున్నవి. కాని అంతటనుఅమ్మబడుచున్నవి 230 గ్రామములు గల యావత్తు తాలూకాలోని, బియ్యంపరిస్థితులు, బాగుగ లేవు అమిలిమిను బియ్యము నిల్వయున్నవి, ప్రజలు చాల ఇబ్బందులు పడుచున్నారు. ప్రక్కనున్న అవకాశాన్ని, కృంగనడ్చుకొంటు తాలూకాలలోని బియ్యం వర్తకులు, మరింత అధ్వాన్నంగా యుండుటచేతను, ఇక్కడి చోడవర్తకులు చల్లరవర్తకులుగాహూడ, రిజిష్టరు చేయబడుటచేతను, పొద్దులాభసులు పొందుటకు వీలగుచున్నది.

చిల్లరకు ఇబ్బంది

ఈ తాలూకాలో పూర్వయుకన్న చిల్లరదొరకక ఇప్పుడు ప్రజలు పడుచున్న ఇబ్బంది మరింత తీవ్రముగా నున్నది. బజారులో 2-12-0 వస్తువులు కొన్నవి, కొరతలేక పోగా నాణాలు ఇచ్చుచుండుటలేదు. దాదాపు కోపరేటివు స్టోర్సువారున్నూ, తపాలీసువారు ఆఫీసులో అమ్మునట్టు బియ్యముకూడ ప్రతి వ్యక్తి 0-8-6 1 సీసా కిర్సనాయిలుకు, 0-4-0 బియ్యంకు కూడ చిల్లర తెచ్చివగాని ఇచ్చుటలేదు.

చోడవరం

చోడవరం, పంచాయితీబోర్డువారు, తమ పంచాయితీ ఏరియాలో, రెవన్యూ కొర్దల నిచ్చి, బియ్యం సరఫరా చేయించవలసినదని, ఏకగ్రీవముగా తేసిన తీర్మానమును, సబుకలక్టరు, సి. పి. స్కాటు దొరగారు చదివిరి, ప్రస్తుతము యీ గ్రామంలో 11 చిల్లర దుకాణాలు నమోదైనవి, స్థానికులకు తనిఖీతో ప్రతి దినము డిపో 1 కి 5 బస్తాలు చొ॥ 36-6-48 తేడిచుండియూ అమ్మించు నందులచే, కొంటెకమ్మకు అలజడి, తద్గ్రామ ప్రజల్ని గృహస్థుల, కుటుంబావసరములను బట్టి తహసీలుదారుగారు, ప్రత్యేక పరిమిట్లు ఇచ్చుచుండుటచే, ఇప్పటి యేర్పాట్లు సంతృప్తికరముగా నున్నది. (స్వ. వి)

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూలై 7 — 1-0 నం.

పసరము 1-కి	(గోపురం)	56-12-0
పసరము 1-కి	(చిల్లర ధర)	57-0-0
వెట్టా బంగారు	(తులం)	78-4-0
గట్టి బంగారు తులము 1-కి		77-10-0
వీసపెండి తులము 100-కి	(వెండి)	120-0-0
వెండి తులం 1-కి		1-3-6

వేరుశెనగనూనె అని నువ్వులనూనె అమ్మెను

వర్తకునకు రూ. 100 జరిమానా

నరసాపూరు, జూలై 3:—

నర్సాపురం పంచాయితీబోర్డు శానిటరీ ఇన్‌స్పెక్టరుగారు, అప్పన పెద్దసుబ్బారావు అనేవర్తకునివద్దకు వెళ్లి నువ్వులనూనె తాంపిలు యివ్వవలసినదనగా అడుగగా తన వద్ద నువ్వులనూనె లేదనియూ, వేరుశెనగనూనె మాత్రమే వున్నదనియు చెప్పెను.

అందుపై వేరుశెనగనూనె శాంపిలు తీసుకొని మద్రాసులో వున్న అనలిస్టుగారికి పంపగా, ఆయన పరీక్షించి ఆ పంపినదానిలో వేరుశెనగనూనెమాత్రము కలదనియు, నూటికి నూరుపాళ్లు కల్తీలేని నువ్వులనూనె అనియు సర్టిఫికేటు పంపిరి.

అందుపై శానిటరీ యిన్‌స్పెక్టరు, వేరుశెనగనూనె అని నువ్వులనూనె యిచ్చినందుకు ఆహార కల్తీచట్టము సెక్షను 5-బి ప్రకారం ప్రాసిక్యూషనుకి సబ్ మేజిస్ట్రేటు శ్రీ జయంతి సత్యనారాయణ బి. యల్. గారిపట్ల కేసు నమోదుచేసి ముద్దాయిని విచారించి రు 100 జరిమానా విధించిరి. (స్వ. వి)

కర్నూలు సంగీత పాఠశాల

శ్రీ వి. నాగయ్యగారి ప్రశంస

కర్నూలు, జూలై 3:—

ఆంధ్రదేశ ప్రసిద్ధ సినీయానటుడగు, న్యూటోన్ పైక్చర్సు డైరెక్టరు శ్రీయుత వి. నాగయ్యగారి అధ్వర్యమున కర్నూలు నారదగానసభ్యులుండలివారు కర్నూలు సంగీతపాఠశాల సహాయార్థం "త్యాగరాజ" నాటకమును తెలుగులో ప్రదర్శించిరి. శ్రీయుతులు వి. నాగాయణమూర్తి బి॥ ఏ, బి॥ యల్., శ్రీ ఓ. శే. శ్రీధరరావు బి. ఏ., బి. యల్ సంగీతవిద్వాన్ గని రామచంద్రయ్య గార్లు నటించిరి. రామయోగిపాత్ర ధరించిన శ్రీ యన్. గోవిందరావుగారును, త్యాగరాజ పాత్ర ధరించిన వి. నారాయణరావు గారును ప్రజలను ఆకర్షించిరి.

శ్రీ నాగయ్యగారు సంగీతపాఠశాలను జరుపుచున్న పైరావురం రామయ్యగారిని, వారిని భూషించి ఆదరించుచున్న రాష్ట్ర బహదూరు జూటూరు రామయ్యగారిని అభినందించిరి. శ్రీ త్యాగరాజు గారు అంధ్రదేశమునుండి కూడ అరవదేశములో నుండిన నెనరున అరవలు అరవ సంగీతమును బాగుగా నేర్చుకొని యీదినం తెలుగు సంగీతము అరవ సంగీతము అని వీలికలు తెచ్చి పెట్టి జీవితాన్ని గందరగోళము చేయుచున్నారనియు ముఖ్యముగా రాయలసీమలో సంగీతపాఠశాలల స్థాపించి జరుపుచున్నది ఆనందదాయకమని తెలుపుచూ వారి పటోత్సాహార్థం రూ 116/- బహూకరించిరి.

నాగయ్యగారు యిచ్చిన విరాళమును పాఠశాల తరఫున రామయ్యగారు స్వీకరించుచు నాగయ్యగారికి ఒక పండితుడ్ని యిచ్చిరి. (స్వ. వి)

ధర్మచేలాదికి ధాన్యం సప్లైలు

నెల్లూరు, జూలై 3:—హింగూఘాట్ లో ఎక్కువగానున్న బియ్యపు కోటాలనుండి అనంతపురము జిల్లా కలెక్టరు 2400 బస్తాలు ఆ తాలూకాకు నిచ్చునట్లుత్తరువులు జారీ తెలిపిరి. ఇప్పటికిపుడే దాదాపు 1500 బస్తా లిచటికి తేబడినవి. పైజిల్లా ప్రాంతములనుండి రాగల బస్తాలు 600 ఇచటికి వచ్చినవి కాని యింకను ఎక్కువ వచ్చుటకు ఇంతకుముందు ఏర్పాటులు చేయబడియుండెను. 3 వారములకు సూచి పై రాగల బస్తాలు చాలవట. (స్వ. వి.)

రాయచూరు

జూలై 3:— రాయచూరు పైచ్చేట్లాక్ ఫారసుమీద రాయచూరు వ్యాపారస్థులగు శ్రీ నంజుండప్ప మెంటికసాయెబ్ షేఖ్ పాయెబ్‌వారు జెయిలుకు మంత్రిగారును, సర్ మిర్జ, యం. ఇస్మాయిల్ గారి గౌరవార్థము 1 వ తేదిన విందు ఏర్పాటుచేయుండిరి. మంత్రిగారును తమ యితరమిత్రులతో బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో జయపూరుకు పోకూ యిచ్చట దిగి విందులో పాల్గొనిరి.

రాయచూరులో పైజాపు గవర్నమెంటు గొప్ప ఆఫీసర్లను యితర ఆంగ్లేయులను ఆమింగులో పాల్గొనిరి. (స్వ. వి)

లాల్గుడి చెరువుకి రూ. 80,000

మదరాసు, జూలై 6:—

త్రిభువనవారి సహాయాభివృద్ధికార్యక్రమమున మదురపంచి తిరుచునాపల్లి జిల్లాలో లాల్గుడికి తొలూకాయందు బమంగారు గ్రామంలో ఉప్పరచెరువు త్రవ్వుటకుగాను రూ 80,000 ఖర్చుగల స్కీమును ప్రభుత్వంవారు ఆమోదించిరి. ఈ చెరువుక్రింద ఉపయోగించు భూములపై ఎకరానికి రూ 11-8-0 నీటితీరువాలు వసూలు చేయబడును.

మదరాసు కార్పొరేషను

మార్కెటుల అభివృద్ధి

మదరాసు, జూలై 7:—

మదరాసు కార్పొరేషను సంఘం నిన్న పాఠంకోలం మేయరు రా॥ బి॥ సి. తాండవింగ ముదల్యారు అధ్యక్షతను సమావేశమై కొనగానే ప్రశ్నోత్తరముల సమయమున, నగరంలో మార్కెటుల అభివృద్ధిగూర్చి వచ్చిన విమర్శలకు ప్రశ్నోత్తరంగా కమిషనరుగారొక ప్రకటన గావించి, గత రెండేండ్లలో మార్కెటులకు చాల అభివృద్ధికరమగు మార్పులు చేసియుంటిరనియు, స్టేట్ పబ్లిసంఘంవారు మదరాసు మెయిలు చేసిన విమర్శలు పరికించవలయునియు తెలిపిరి. మూడు సంకరాణాలు తిరిగి కట్టుటకు రూ 15000 ఖర్చు చేయబడెననియు, కోళ్లబజారు తిరిగి కట్టబడెననియు, మూడు మార్కెటు యిచ్చివరకు కన్న చాల అభివృద్ధి చెందినదనియు, చాని అడుగుల మీద మన్నరుకొనాలు తీసివేసినట్లో చాల నష్టము వచ్చునని తెలిపిరి. జాషువబజారు అభివృద్ధికి రూ 10000 ఖర్చు చేస్తామనిరి.

డి. యం కన్నప్పరు, పి. యం. ఆదికేశవులు బాయకగార్లు (జెయిలుకి పోయినారు) సభ్యత్వము గోల్పోయినందున తిరిగి సభ్యులుగ చేర్చుకొనబడవలెనను తీర్మానంగ్రహించబడెను.

త్యాగరాయ నగరంలో 50 గ్రౌండులు స్థలము అక్కడివారు తక్కువ ధరకు యిప్పించవ కోరిరి. గ్రౌండు రూ 400 -కు వచ్చిన యివ్వవచ్చునని కమిషనరుగారు సూచింపగ, ఆర్థిక స్థాయిసంఘమువారు మార్కెటులో ప్రస్తుతమున్న అధిక ధరలే విధించవలసి సిఫార్సు చేసిరి. సభలో అధికరణయే అనుమతించబడెను.

మదరాసు రెలిహోము కంపెనీని ప్రభుత్వంవారు కొనుటవలన కార్పొరేషనుకి వచ్చే పన్నుగూర్చి విచారింప ఒక ఉపసంఘము నియమింపబడెను.

త్యాగరాయ నగరంలో మాంసంమార్కెటు కేసునకను ఖర్చులు భరించుటకు కమిషనరుకి అనుమతి యీయబడెను. ఇందుకు సంబంధించిన యితర విషయములు రహస్యంగా చర్చింపబడెను.

అనాథక్షేత్ర సంస్కారానికి ఏజాతి కైనా రు 15 కార్పొరేషనువారు యివ్వరాదు తీర్మానించబడెను.

ఎ. వి. రామనుగారు శానిటరీ ఇంజనీరు క్రొత్త సభ్యులు నిన్న రాజభక్తి ప్రమాణం గైకొనిరి.

మదరాసులో బియ్యం కొరత

మదరాసు, జూలై 7:—

కలక్టరుగారు డిస్ట్రిక్టుకి నలివారం సరఫరాచేయుటకు కొనుగోలు చేసిన 40.0 బస్తాల బెల్లూరుబియ్యం అయినందున కొనుటకు చాలమంది ఎగబడి స్టోరులవద్ద సంపులుచేరి కొన్నవిన్ని సరఫరాచేసి 4000 తెలవాడబియ్యం. అది పలుపులకి నచ్చలేదు. తెలవాడసరఫరా పంచేనా వుండి. కోజికి 1000 బస్తాలు చొప్పున పంపిణీ చేస్తామని కలక్టరుగారు తెలిపిరి.

సివిలుసప్లయిసుకమీషనరు మాధవరావుగారు త్వరలో వెల్లూరుకుపోయి మదరాసుకు సప్లయియ్యే ఏర్పాటులగూర్చి యోచించుకని తెలియుచున్నది.

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, జూలై 7:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ.	పై.
54/2 నిప్పాన్ చలవరకం	48-0-0	
జపాను రెయూన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ)	ప్లాకులేదు
(150 నెం. 1) జోతి	,,	
3/150 ప్లార్ ఎలిఫెంటు (10 పౌనులు)		
జపాను రెయూన్ నూలు		ప్లాకులేదు
శుద్ధరమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు	20-0-0	
40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు	13-8-0	
60 నెం (5 పౌనులు) బూడిదెరంగు	25-0-0	
80 నెం (5 పౌనులు)	36-0-0	
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు		
30 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	18-0-0	
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	19-0-0	
40 నెం కామధేను (10 పౌ)	26-4-0	
40 నెం కొచిన్ (10 పౌనులు)		ప్లాకులేదు
30 నెం పయనీరు (5 పౌ)	26-8-0	
30 నెం కొలారి	25-12-0	
60 నెం ధనలక్ష్మి (5 పౌ)		ప్లాకులేదు
60 ఎస్. నెం కొచ్చిన్ (5 పౌ)	,,	
80 నెం. పయనీరు (5 పౌనులు)	,,	
80 నెం.	42-0-0	
100 నెం. పయనీరు	,,	74-0-0
,, ,, ఇతర రకాలు	65-0-0	
28 నెం (10 పౌ)	28-0-0	
30 నెం ,,	28-12-0	
32 నెం ,,	24-6-0	

మదరాసు ధరలు

వేరుశెనగ

మద్రాసు, జూలై 7:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగ్రౌండులు)

క్రొత్తరకం పెషిక్‌పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	88-0-0	88-8-0
వేరుశెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి	పెక్కురకం	స్టాకులేదు
ఎక్సెల్లర్	178-0-0	180-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి		16-14-9
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సెల్లరు సర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం		214-0-0

చక్కెర

కాన్పూరు 43-15-3 46-5-9

విదేశ ధరలు

లండను ధాన్యాలు

లండన్, జూలై 6:—

	జనుకటిధర	నేటిధర
అవిశెగింజలు టన్ను 1-కి	జూలై-ఆగస్టు	
,, ,,	22-12-0	22-12-6
అవిశెగింజలు బొంబాయి (లండన్)		
,, ,, నామకం పౌ	33-15-0	33-15-0
అవిశెగింజలు కలకత్తా టన్ను 1-కి		

రూ. 1,000 లు పందెము

అద్భుతపరిశోధన

మాజిక్ ఉంగరము

ఈ ఉంగరము కనికట్టువిద్య ఆధారంగా తీసుకొని తయారుచేయబడినది. ఈ ఉంగరం దుష్టగ్రహాల బాధనుంచి తప్పించి, రోగాలు ముదలైన అపాయాలనుంచి కాపాడుతుంది. నిమ్మల్ని ద్వేషించేవారు కూడా మీరంటే అతిఆప్యాయంగా వుంటారు. ప్రేమ, కోర్టువ్యాజ్యాలలో జయం కల్గి మితిలేని ధనమార్జించగలరు. అది మీకు కేవలం ఒక అంగరక్షకుడు. E(2-85)

వెల 1-కి రూ. 1/15/-, రూ. 5/-లకు 3, రూ. 18/-లకు 18. పోస్టేజి వేరు.

గుణ మివ్వనిచో వెల వాపసు.

EASTERN ARTS ACADAMY,
P. B. 330. LAHORE.

రెక్రూట్‌మెంటు

విమానదళపు రెక్రూటింగు టూరింగ్ పార్టీయొక్క సంచార కార్యక్రమము

రెక్రూటింగు వారు నిర్వహణార్థం కారి, భారత విమానదళములో దిగువ తెలిపిన వాటియందు ఆర్డీరునొందు అభ్యర్థులను సందర్శించుటకు జూలైమాసములో ఆయా తేదీలలో, యీదిగువ పట్టణములకు విచ్చేయుదురు.

టైలర్స్ ఆపరేటర్లు.	స్టోయిట్ మెకానిక్కులు.
ఇన్‌స్ట్రుమెంటు రిపేరర్లు.	సూపర్లు.
మోటారు మెకానిక్కులు.	భోజనాగ్రాహర్లు వగైరా వగైరా.
ఎలక్ట్రీషియన్లు.	

దరఖాస్తుదారులు తమ తమ విద్యా తదితర యోగ్యతాపత్రములతో హాజరుకావలెను. 18 సం॥రముల నుంచి 38 సం॥ల లోపు వయస్సుగల పురుషులు తగియుందురు.

పట్టణాలు	సందర్శించుస్థలము	తేదీలు
బెజవాడ	గ్రాండ్ హోటల్ బందరులో	జూలై 10 to 13
మచిలీపట్టణం	,,	జూలై 14 to 16
గుడివాడ	,,	జూలై 17
ఏలూరు	,,	జూలై 18 to 20
తాడేపల్లిగూడెం	,,	జూలై 21
నిడదవోలు	,,	జూలై 22

మంచి జీతమే కాకుండా

భోజనం, దుస్తులు, ఉనికి ఉచితంగా బడయగలరు.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి చక్కెరను నిలిపి సులువబడిన వీర్యమును గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములబిగి, వీర్యవృద్ధి, రతివారుగ్యము కలిగించును. సీసా 1-కి రు 3/- పోస్టేజితో. పి. ఆర్. మెడికల్ హాలు, రామచంద్రపురం తూ॥గో॥

గర్భాశయవ్యాధులకు

సీతా

పేరుపొందినరసాయనము

ఏజంట్లు

తటవర్తివెంకటరత్నం బ్రదర్స్, భీమవరం.



విజయ సాధనం

ఇండియన్ ఎయిర్ ఫోర్సుకు చెందిన యువకవైమానిక ప్రవీణులచేతిలో ఇది శత్రు నిర్మూలకసాధనం. ఎందుకంటే దీని సహాయంతోనే వారు తమ విమానాలను ఆకాశంలోకి తీసుకొనిపోయి, యుద్ధోన్ముఖులౌతారు.

ఉత్తమదైనదానికుబూ, ఉన్నత శిక్షణా, సర్వశ్రేష్ఠ విమానాలూ మనకున్నట్లయితే జపానీయ విమానాలను మన ఆకాశ వీధులనుండి తరిమివేయటం సాధ్యమవుతుంది. కాని మరొకవిషయంకూడా ఉన్నది. మనం అత్యవసరంకాని వస్తువులు కొనటం మాని నప్పుడే విమాన నిర్మాణానికీ, ఆయుధోత్పత్తికీ అవసరమైన సామగ్రిపుష్కలంగా లభిస్తుంది. యుద్ధవ్యయం అపారమైనది గనుక, మనం మిగల్చగల ప్రతిపైసాకూడా ప్రభుత్వానికి ఋణం ఇవ్వటం అత్యవసరం. జపానీయులను ఎదంగా తంచాలనే మన తీర్మానాన్ని మన పొదుపుద్వారా మాత్రమే బలపరచగలము.

డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లు

...లేక డిఫెన్స్ లోన్స్

సర్టిఫికేట్లు మీ సమీపంలో వున్న పోస్టాఫీసులో దొరుకును. రూ. 10 ల మీద పదినెలవత్సరాలలో రు. 3/9 లు లాభము.

తప్పు మరేమైనా కానేముందు — కొంచెం యోచించండి

C. P. U. 30 TG.

ఏషియన్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.

1942 డిశంబరు 31-వ తేదీతో అంతమగు సంవత్సరమున ఏషియన్ అస్యూరెన్స్ కంపెనీకి రు. 96,71,410 లకు 3,273 జీవితబీమా ప్రపోజలులు వచ్చినవి. ఛీమా మొత్తము రు. 84,40,733 లకు 3002 కొత్తపట్టాలు జారీచేయబడినవి. 1942 వ సం॥ ప్రీమియము రాబడి రు. 23,79,978 లు. డిఫర్డ్, డివిడెండ్ల రాబడి రు. 4,73,755 లు. మొత్తము ఆదాయములు దామాయిషా 28 94. కొన్యవలు రాబడి ఖర్చుల దామాయిషా 11 85. ప్రస్తావన పాలున మరణములచే రు. 4,38,846 లకు 242 పట్టాలును, ఛీమా గడువు తీరుటవలన రు. 4,89 631 లకు 219 పట్టాలును క్లెయిము లయినవి. సంవత్సరాంతమున జీవితబీమానిధి రు. 1,11, 16,919 లుండినవి. ఇందు 1942 వ సం॥న చేర్చిన మొత్తము రు. 14,27,365 లు. కంపెనీ పెట్టుబడుల విలువలన్నియు 1942 డిశంబరు 31 వ తేదీ ఉండిన మార్కెటు విలువకే లెక్కకు తీసికొనబడినవి.

1941 వ సం. కన్న 42 వ సం. కొత్త వ్యాపారము పెరిగినవు ఆయుర్వాయము దామాయిషా తగ్గియున్నది. 1942 వ సం॥ వ్యాపారపు టంకెలు కంపెనీయొక్క సర్వతోభివృద్ధిని తెలుపుచున్నవి.

ఉచిత మ

నెలకు రూ. 775/-లు గణింపకోండి

నెలకు రూ. 775/-లు గణింపకోవాలన కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి 6 తులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా జులు, ఒకజత చెవిపోగులు, కొత్తమోస్తర ఉంగరాలు రెండు శాంపిలుగా పంపబడును ఉచితం:—ఆదరణలు, ఏజన్సీవివరములు గల క్యాటలాగు ఉచితం. నేడే వ్రాసుకొనండి. A/2-85

THE ALLIED TRADERS,
(A. P.) P. B. 251, Lahore.

రమణవిల్వాస్టిని

పీర్యమును గట్టిపరచి, ధారణశక్తిని వృద్ధిచేసి సంభోగములో తృప్తి కొందించు పరమౌషధం. రూ. 1/- మందపడుచుంటే ఛార్జీ, 184 వైనాబజారు, మద్రాసు.
ఆకెపాడు:—కాకరపర్తి వెంకటేశ్వర్లు.
అనంతపురము:—వై. సాంబయ్య, టార్టిపేట.
అనకాపల్లి:—కే. యం. జోర్జు,
కాకినాడ: లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌రోడు.

సుగంధమే

స్త్రీల సమ్మోహనాస్త్రము. ఈ సుగంధమైన పెంటును వాడి చూడుడు.

ఒట్టో డిల్ బహార్

(రిజిస్టర్డు.)

మీ చేతిరుమాలుపై కొద్దిగా వేసుకుంటే యెంతో సేపటివరకు నిర్మలంగా వుంటుంది. ఇది పువ్వులలోనుంచి తీసి సీసాలలో పట్టబడెను. దాని సుగంధం చెట్టిగావుండిరు మధురంగాను, సున్నితంగాను వుంటుంది. యిప్పుడు ఒక్క సీసా కొనిచూస్తే, మళ్లీ దాన్ని వదల్లేరు.

దానిలో మద్యసారమేమీ లేదు. కేవలం పువ్వుల్లోంచే తీయబడినది. మీ సౌకర్యానికిగాను సారంతీసి చిన్న సీసాలలో పట్టబడినది. వెల ¼ ఔన్సు రూ. 1-4-0. 1 డ్రాం అ. -/14/- పెంటెడ్ కార్డులు ఉజను అ. 10/- పెం. 2.

సోలే ఏజెంట్లు:
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి. 2.

సులభమార్గము దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు



డిస్ట్రిబ్యూటర్లు:- ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

హాక్-గవర్నరు ఉత్తర ప్రత్యుత్తరాలు

(1-వ పేజి తరువాయి)

పరిస్థితిని రాజకీయ పరిజ్ఞానముతో వ్యవహరించుటకు గవర్నరు గొప్పగా ఆకర్షితులైనారని నా కోరిక. ప్రజలతో కొట్లాడుతూ సిగపట్లు పట్టుటకు పరికరాలని తెలుపుతున్నాను ప్రజల జీవితావసరములకు తగినట్లు పాలించవలెను. గాని అధికారుల భావాలే ప్రధానమని ఎంచి వ్యవహారములను సాగించరాదు. మీరు మీకు సర్వాధికారుల తోడ్పడి సహకారానికి సిద్ధముగా నుండే మంత్రుల సహాయం కోరవలెనుగాని అధికారుల సలహా అనుసరించుటకు యత్నించరాదు.

ఆహార సమస్యలు

మంత్రుల బాధ్యతలను లేకపైనా గుర్తించకుండా మీరు వ్యక్తిపరంగా కలుగజేసికొనుటను గురించి కొన్ని విషయాలను నేను మిక్కిలి సంగ్రహంగా తెలుపుతాను ఆహార్యా బస్తాలను సంపించడం పద్ధతి విషయంలో 1943 ఏప్రిలు నెలలో వాణిజ్య కార్మికశాఖ సంయుక్త కార్యదర్శికి మీరు కఠిన ఉత్తరమును పంపినారు. ఇండియా ప్రభుత్వచట్టము పకారం బెంగాలులో ప్రభుత్వం తాత్కాలికంగా రద్దుచేయబడినట్లును ఆ చట్టము 93 వ సెక్షను ప్రకారం ప్రభుత్వమునకు మీరే ప్రధానాధికారిగా నున్నట్లును మీరు పని చేసియున్నారు ప్రజలకు కావలసిన ఆహార పదార్థముల సమస్య మిక్కిలి ముఖ్యమైనది. గనుక సైనికాధికారులయొక్కయు ఇండియా ప్రభుత్వాధికారులయొక్కయు లోకలను నెరవేర్చుటకు ఉత్తమమైన పద్ధతి యేది అని నిర్ణయించుటకు మీరు మంత్రివర్గమువారి సభను జరిపి వారితో చర్చించి యుండవలసినది. ఆ శాఖకు సంబంధించిన మంత్రి కలకత్తా నగరములో నే నున్నప్పటికిని ఆతనిని కూడా మీరు పిలువనంపి యుండలేదు. సంయుక్త కార్యదర్శిని మాత్రమే మీరు పిలిచి బియ్యమును వెంటనే పంపించే పనియొక్క భాధ్యతను వహించవలసిందని ఆతనికి మీరు ఉత్తరువు యిచ్చితిరి. బెంగాలులో యే యే ప్రాంతాలలో బియ్యమును ధాన్యమును కొనవలసినవాటికంటే హెచ్చుగా వున్నాయో వాటిని పంపించటానికి యేది ఉత్తమమైన పద్ధతియో ఏపద్ధతిప్రకారము వ్యయము చాలా తక్కువయగునో అనేవిషయములను పరిశీలించి మీరు జాగ్రత్తగా యోచించనే లేదు మీ ఉత్తరువులను నెరవేర్చడమునకు తాను ఏర్పాటులు చేస్తూఉండగానే మీరు మళ్లీ తొందరపడి 24 గంటలలోగా మూడుజిల్లాలలోనుంచి అదనముగానున్న బియ్యమును పంపించివేయవలెనని తనకు మీరు నిర్ధారణగా ఉత్తరవుచేసినట్లు సంయుక్త కార్యదర్శి చెప్పాడు. అప్పుడుకూడా మీరు మంత్రులతో ఆలోచించలేదు. మీకు మంత్రులు మీద నమ్మకంలేదని దీనివల్ల ఊహించవలసి వస్తున్నది. ఈ కారణాలవల్ల యీ బియ్యం సరాసరిపద్ధతి పూర్తిగా విఫలమైనది. మీ ఉత్తరువులను వెంటనే నెరవేర్చవలెనన్న తొందరవిడిలో యీపనిని ప్రారంభించే సమయానికి ఒక మనుష్యునికి సంయుక్త కార్యదర్శికి వెంటనే 20 లక్షల రూపాయలు యిచ్చాడు. అతనితో ఎట్టి పరతులను మాట్లాడుకోలేదు. ప్రజల తాలూకు యీ పెద్ద మొత్తము నష్టమై పోకుండుటకుట్టి రక్షణలను ఏర్పాటు చేసుకొని యుండలేదు. మీ ఉత్తరువులను నెరవేర్చుటకు తాను పనిని ప్రారంభించినని చూపించుటకు మాత్రమేతడు యీరీతిగా చేసెను. ఈ సంగతులన్నీ మాకు వెంటనే తెలియలేదు. కొంతకాలమైన పిమ్మట తెలిశాయి ఈ అవకతవకను సరిచేయుటానికి మేము శక్తికంచనలేకుండా పనిచేశాము. కాని యీ అనర్థమును మేము కూడా తప్పించలేకపోయినాము. దురదృష్టంవల్ల ప్రభుత్వమునకు యిట్టి దుస్థితి కలిగింది. నవదళరముగా మీరు కలకత్తాలోని పార్లమెంటరీ కార్యదర్శులను నియమించుటలోను కడపటి నిర్ణయమును చేసే అధికారము ప్రధాన మంత్రియైన నాకే యుండవలెను. మిక్కిలి గొప్ప కారణములుంటే తప్ప మీరు యిట్టి విషయములలో నాసలహాను తిరస్కరించి యుండకూడదు. బ్రిటనులో మంత్రివర్గమునుసరించి ప్రధానమంత్రి చేసిన సూచనలు ఎన్నడూ కూడా తిరస్కరించబడియుండవు. అలాంటి జరగడం కేవలం అసంభవమే. ఈ విషయములలో మీరు మాత్రం నా కోరికలను పూర్తిగా తిరస్కరిస్తూనే యుంటిరి. సర్ నాజిముద్దీన్ గారిని అతని పక్షమువారిని మంత్రులుగా చేయవలెనన్న ఆసాధ్యమైన కోరికతో మీరు బహుశా యీలాగే చేసి యుండరు ఇప్పటికి ఎనిమిది నెలలు గడచినవి. సర్ నజిముద్దీన్ పక్షమువారిని సంతృప్తిపరుచుటకు మీరు చేసిన ప్రయత్నాలన్నీ కూడా విఫలమైనవి మీయా సలహాలను పూర్తిగా తిరస్కరిస్తూ యుండడంవల్ల ప్రభుత్వమునకు సంబంధించిన వేరువేరుశాఖల పరిపాలన సరిగా జరుగుటకు గొప్పగొప్ప ఆటంకములు ఏర్పడినవి. మంత్రులు భరించవలసిన ఎంతమాత్రం అలవికాని గాయాలు మంత్రులమీద పడినవి. ఇట్టి ఫలితము కలుగుటకు మీరు అవలంబించిన పద్ధతియే మూలకారణము.

ఇరవల కొలదిదినములక్రిందట గవర్నమెంటు సెక్రటరీలు తమసొంత జవాబుదారీతనముతో లేక మీ అనుమతితోనో కొన్ని ఉత్తరువులను జారీచేయుండినట్లుగా నాకు తెలిసినది. ఉదాహరణగా కొన్ని చెప్పెదను. ఇండియా గవర్నమెంటువారి క్రింద పనిచేయుటకై బెంగాలు గవర్నమెంటువారు కొందరు ఆఫీసరులను ఒప్పగించిరి. సదరు ఆఫీసరులను తిరిగి బెంగాలుగవర్నమెంటుయొక్క నవుకరీలోనికి పంపివేయవలెనని కోరుచు ఉత్తరువు పంపబడెను ఇండియా రక్షణచట్టమున్నూ రూల్సున్నూ అనుసరించి సదరు చట్టములోని 76 (బి) సెక్షన్ ప్రకారం బెంగాలు గవర్నమెంటు వారు చలాయించగల అధికారమును ఆయా జిల్లాలలోని స్థానికాధికారులు చలాయించవచ్చునని సదరు అధికారము వారికి ఒప్పజెప్పడం ఒక ఉత్తరువు జారీచేయబడెను. ఈ విషయములో నానో సంప్రతించియుండలేదు. ఆయాశాఖలకు సంబంధించిన మంత్రుల సంప్రతింపు లేకుండా నే ఏదో ఒక ముఖ్యమైన వ్యవహారవిషయములో ఆర్డర్లు జారీచేయబడుచున్నట్లుగా ప్రతిదినము ఏదో ఒక క్రొత్తవిషయము నా కంటబడుచునే యున్నది. మీరే యీపను లన్నియు చేసినప్పటికి, మీరు చేసిన ఈపనుల కన్నింటికి ప్రధానమంత్రియైన నేను బాధ్యుడ నగుదునన్నాను. మాకు ఏమీన్నీ తెలియకుండా జరుపబడిన వ్యవహారవిషయముల కన్నింటికి నన్ను బాధ్యునిగా చేయడం చాలా అక్రమం. రాజ్యాంగచట్టమునకు విరుద్ధంగ మాకు తెలియకుండా కొందరు కొత్త ఆఫీసర్లు నియమింపబడుతున్నారు. వారిని మాకు అంటగట్టుచున్నారు. ఆయా సందర్భపరిస్థితుల నిర్బంధంవల్ల వారిని మేము అంగీకరించవలసివస్తోంది. మాకు ఇక గత్యంతరం లేదు. ఇటువంటివి అనేకసందర్భాలు ఉదహరించగలను. కాని, నా కష్టనిష్ఠురములను విశదీకరించుటకు పైజెప్పిన తార్కాణములు చాలునని ఇంతటితో విరమించుచున్నాను.

అధికారులు మంత్రులను ధిక్కరించుట

కొన్ని సందర్భములలో ఖాయమైన ఉద్యోగములు గల సర్కారు అధికారులు మంత్రులను ధిక్కరించారు. సనోవా కాశీ జిల్లాలోని సనోవా అనే ఊళ్లో కొందరు స్త్రీలు మానభంగము చేయబడినదని నివేదింపబడెను. ఫెనీ అనే ఊళ్లో అదనపు డిప్యూటీకలెక్టరు అదనపు ఆడిమనలు సబుడివిజనలు ఆఫీసరుగా పనిచేయుచుండెను. అచట జరిగిన ఘోరాతిఘోర అపచారములను గూర్చి జిల్లా మేజిస్ట్రీటుకు తెలియజేసెను. ఈ విషయములో ఏమి వ్యవహారచర్యలను జరుపవలెనో తెలియజేయవలసినదిగా కోరెను. డిప్యూటీకలెక్టరు యీ విషయంలో జోక్యం కలుగజేసికొని వ్యవహారచర్యలను జరుపుటకు కొందరు పెద్ద అధికారులకు ఇచ్చపడలేదు. ఈ విషయంలో వ్యవహారచర్యలను జరుపదలంచిన డిప్యూటీకలెక్టరు ఫెనీనుండి బదిలీచేయబడెను. ఒక్క తింతి వార్తతో అకస్మాత్తుగా అతడు స్థానికాధికారుల కోరిక ననుసరించి చీఫ్ సెక్రటరీచే బదిలీచేయబడెను. అప్పట్లో నేను ప్రధాన మంత్రినై యుండేని. కాని వారితో సంప్రతించకుండానే చీఫ్ సెక్రటరీ సదరు ట్రాన్సఫరు ఆర్డరును జారీచేసెను. ఫెనీలో జరిగిన ఘోరదుర్నయమును లెట్టితో తెలిసికొనుటకై నేను ఫెనీగ్రామమునకు వెళ్లినప్పుడు సదరు డిప్యూటీకలెక్టరు ట్రాన్సఫరు చేయబడినట్లుగా నాకు తెలిసినది. సదరు ట్రాన్సఫరు జరిగిన చాలా దినములకు నాకు ఆ సంగతి తెలిసింది.

సదరు ట్రాన్సఫరు ఉత్తరువుకు సంబంధించిన కాగితాల దస్త్రం తెప్పించి చూచాను. మొట్ట మొదట డిప్యూటీకలెక్టరు ఇచ్చిన టెలిగ్రాము ఆ దస్త్రములో లేదు—"డిప్యూటీకలెక్టరు చాలా అవివేకముగా వ్యవహరించినాడు" అనేరీమార్కు మాత్రము ఒక పెద్ద అధికారి వ్రాసెను. డిప్యూటీకలెక్టరు చాలా భయపడ్డాడు. వెంటనే కొన్ని దినములవరకు సెలవుకు దరఖాస్తు పెట్టెను. అతనికి సెలవు నిరాకరింపబడెను. వెంటనే సిరాజ్‌గంజికి ట్రాన్సఫరు చేయబడెను. అతనిని చిరాగాంగు డివిజను నుంచి పంపివేయవలెనని పైఅధికారులు చాలామంది పట్టుబట్టిరి. అందువల్ల అతనికి సెలవు ఇవ్వబడలేదు.

ప్రధానమంత్రినికూడా జోక్యం కలుగజేసికోనియ్యలేదు

నేను ఫెనీగ్రామానికి వెళ్లదలచియున్నానని మీరు తెలిసినప్పుడు నన్ను అచటకు పోకుండనియు అచటి స్థానికాధికారులకు అనవసరమైన చిక్కులు కల్పించవద్దనియు మీరు నాతో చెప్పిరి. నేను ఎవ్వరికిన్నీ చిక్కులు కల్పించదలంచుకోలేదని మీతో అన్నాను. ప్రజలకు ఆపత్తు సంభవించినప్పుడు ఆ ప్రాంతానికి వెళ్లి గౌరవం నా విధియని చెప్పితిని. నేను అక్కడికి వెళ్లేసరికి పట్టణంగాను డివిజనులోని అధికారులందరు ఫెనీకి వచ్చియుండిరి. దుర్నయములు జరిగిన ప్రదేశానికి నన్ను పోనీయకుండా నివారించవలెనని వారు సంకల్పించిరి. నేను వెళుటకు రాకుండా నన్ను బ్రతిమాలి నాకు చెప్పజెప్పవలసినదని గవర్నమెంటు సెక్రటరీకి తంతి ఇచ్చినట్లు నేను తెలిసికొనునట్లు చేసినాడని చిట్టగాంగు డివిజను కమీషనరు నాతో స్పష్టంగా చెప్పెను. అందువల్ల నేను ఆగ్రామానికిపోలేదు. ఎందువల్ల ననగా, నేను ఉద్యోగస్థులైన అధికారులతో తగాదాలు పెట్టుకొనవలెనని దలంచుకోలేదు. ఏ స్త్రీలు మానభంగముచేయబడెనని చెప్పబడుచుండెనో, వారి బంధువులను కొందరినిన్ని, మరణించిన భర్తల బంధువులను నేను కలసికొంటిని. నాకు కొన్ని కాగితాలుకూడా లభించాయి. వాటివల్ల జరిగిన విషయాలను గూర్చి యిక సందేహించుటకు అవకాశం లేకపోయింది. డిప్యూటీకలెక్టరును అకస్మాత్తుగా ట్రాన్సఫరు చేయుటయున్నూ, మీరు నన్ను ఫెనీగ్రామానికి పోవద్దని కోరుటయున్నూ ఆ గ్రామానికి పోకుండానున్న అనేక అధికారులు పోవద్దని బ్రతిమాలుటయున్నూ నిజసందర్భములను తేటతెల్లము చేయుచునేయున్నవి. అధికారుల ప్లానులకు ఎత్తులకు అనుగుణంగా ప్రవర్తించడేమో అనే భయంచేత ప్రధాన మంత్రినికూడా జోక్యం కలుగజేసికోవద్దని మీరు తొలగిస్తున్నారు. కనుక, యీ విషయమై యింతకంటె వ్యాఖ్యానం చెయ్యడం అనవసరం.

బెంగాలీ సైన్యమును ఏర్పాటుచెయ్యాలి

తేజీ బ్రాంబోర్డు కాలేజీలు కలకత్తాలో యూనివేయుటను గూర్చి యీ లేఖ చివరి భాగమందు ప్రస్తావింపబడెను:—

హిందూ యువకులు మహమ్మదీయ యువకులు సుమారు రోకలకుమంది చొరి సమముగా చేర్చబడిన బెంగాలీ సైన్యమును సిద్ధపరచుటకు మీరు అనుమతించవలెనని మళ్లీ సవరించుటానికి వీలులేనిస్థితి కలిగిన పిమ్మట ఆ సంగతులను అప్పటప్పుడు మీకు తెలియజేయుటకు కోసము మాత్రమే మీరు నాతో మాట్లాడుచుంటిరి. డెప్టాముఖద్వారములో నున్న వేరు వేరు దీవులలో వ్యవసాయపనులను జరిపేనిమిత్తము పడవలు సముద్రములోనికి వెళ్లవలసియుంటే పర్మనెంటు ఆఫీసర్లు నిరోధము కలుగజేశారు. వారు మీ అనుమతితోనే యీలాగు చేసియుండవచ్చును. వారు చేసిన పొరపాటులలో యిది మిక్కిలి గొప్ప పొరపాటు. అటుతరువాత దాని అవశ్యకతను వారు కొద్దిగా తెలుసుకొని, తరువాత అప్పుడైనా వారు మిక్కిలి కొద్ది సంఖ్య పడవలను మాత్రమే సముద్రంలోనికి వెళ్లనిచ్చిరి. అప్పటికప్పుడే కాలాతీతమై పోయింది వివరాలను తెలుపడం అనవసరం. మంత్రులకును సహోద్యోగి మంత్రికిని ఏసంగతి కూడా తెలుపకుండా ఆఫీసర్లతో సైనికాధికారులతోను మాత్రమే ఆలోచించి యీ స్కీమువంకను కూడా సిద్ధపరచిరి, అనగా మాత్రమే నేను చెప్పవచ్చాలను.

పోలీసుగార్డు దళములను ఏర్పరుచుటను గురించి మేము చేసిన సూచనలకు చాలా ఆలస్యం చేసినమ్మట మీరు అంగీకరించితిరి. కాని యీ దళములలో కూడా ఉద్యోగులకు పూర్తిగైన సంబంధం అదివరకే గలుగజేసితిరి. చట్టముప్రకారం మీరు మా సలహాను అంగీకరించి యుండవలెను. కాని మీరు అంగీకరించి యుండలేదు. ఈ దళములను ప్రభుత్వోద్యోగులే పూర్తిగా వశపరుచుకొనిరి. అందువల్ల గొప్పనష్టం కలిగింది నేనిని మీ రెంతవరకు సరిచేయుగలరో నాకు తెలియదు.

మంత్రులసంఖ్యను హెచ్చించుటకు నిరోధం

మంత్రుల సంఖ్యను హెచ్చించవలెనని పార్లమెంటరీ కార్యదర్శులను నియమించవలెననియు నేను చాలా ప్రయత్నము చేసితిని. మొదటినుంచీనూడా మీరు నా ప్రయత్నములను నిరోధిస్తూనే యున్నారు. చట్టము ప్రకారము మీ కెటువంటి అధికారములు ఉన్నప్పటికిని మంత్రివర్గ నిర్మాణములోను పార్లమెంటరీ కార్యదర్శుల నియమించుటలోను కడపటి నిర్ణయమును చేసే అధికారము ప్రధాన మంత్రియైన నాకే యుండవలెను. మిక్కిలి గొప్ప కారణములుంటే తప్ప మీరు యిట్టి విషయములలో నాసలహాను తిరస్కరించి యుండకూడదు. బ్రిటనులో మంత్రివర్గమునుసరించి ప్రధానమంత్రి చేసిన సూచనలు ఎన్నడూ కూడా తిరస్కరించబడియుండవు. అలాంటి జరగడం కేవలం అసంభవమే. ఈ విషయములలో మీరు మాత్రం నా కోరికలను పూర్తిగా తిరస్కరిస్తూనే యుంటిరి. సర్ నాజిముద్దీన్ గారిని అతని పక్షమువారిని మంత్రులుగా చేయవలెనన్న ఆసాధ్యమైన కోరికతో మీరు బహుశా యీలాగే చేసి యుండరు ఇప్పటికి ఎనిమిది నెలలు గడచినవి. సర్ నజిముద్దీన్ పక్షమువారిని సంతృప్తిపరుచుటకు మీరు చేసిన ప్రయత్నాలన్నీ కూడా విఫలమైనవి మీయా సలహాలను పూర్తిగా తిరస్కరిస్తూ యుండడంవల్ల ప్రభుత్వమునకు సంబంధించిన వేరువేరుశాఖల పరిపాలన సరిగా జరుగుటకు గొప్పగొప్ప ఆటంకములు ఏర్పడినవి. మంత్రులు భరించవలసినదానికి ఎంతమాత్రం అలవికాని గాయాలు మంత్రులమీద పడినవి. ఇట్టి ఫలితము కలుగుటకు మీరు అవలంబించిన పద్ధతియే మూలకారణము.

ఇరవల కొలదిదినములక్రిందట గవర్నమెంటు సెక్రటరీలు తమసొంత జవాబుదారీతనముతో లేక మీ అనుమతితోనో కొన్ని ఉత్తరువులను జారీచేయుండినట్లుగా నాకు తెలిసినది. ఉదాహరణగా కొన్ని చెప్పెదను. ఇండియా గవర్నమెంటువారి క్రింద పనిచేయుటకై బెంగాలు గవర్నమెంటువారు కొందరు ఆఫీసరులను ఒప్పగించిరి. సదరు ఆఫీసరులను తిరిగి బెంగాలుగవర్నమెంటుయొక్క నవుకరీలోనికి పంపివేయవలెనని కోరుచు ఉత్తరువు పంపబడెను ఇండియా రక్షణచట్టమున్నూ రూల్సున్నూ అనుసరించి సదరు చట్టములోని 76 (బి) సెక్షన్ ప్రకారం బెంగాలు గవర్నమెంటు వారు చలాయించగల అధికారమును ఆయా జిల్లాలలోని స్థానికాధికారులు చలాయించవచ్చునని సదరు అధికారము వారికి ఒప్పజెప్పడం ఒక ఉత్తరువు జారీచేయబడెను. ఈ విషయములో నానో సంప్రతించియుండలేదు. ఆయాశాఖలకు సంబంధించిన మంత్రుల సంప్రతింపు లేకుండా నే ఏదో ఒక ముఖ్యమైన వ్యవహారవిషయములో ఆర్డర్లు జారీచేయబడుచున్నట్లుగా ప్రతిదినము ఏదో ఒక క్రొత్తవిషయము నా కంటబడుచునే యున్నది. మీరే యీపను లన్నియు చేసినప్పటికి, మీరు చేసిన ఈపనుల కన్నింటికి ప్రధానమంత్రియైన నేను బాధ్యుడ నగుదునన్నాను. మాకు ఏమీన్నీ తెలియకుండా జరుపబడిన వ్యవహారవిషయముల కన్నింటికి నన్ను బాధ్యునిగా చేయడం చాలా అక్రమం. రాజ్యాంగచట్టమునకు విరుద్ధంగ మాకు తెలియకుండా కొందరు కొత్త ఆఫీసర్లు నియమింపబడుతున్నారు. వారిని మాకు అంటగట్టుచున్నారు. ఆయా సందర్భపరిస్థితుల నిర్బంధంవల్ల వారిని మేము అంగీకరించవలసివస్తోంది. మాకు ఇక గత్యంతరం లేదు. ఇటువంటివి అనేకసందర్భాలు ఉదహరించగలను. కాని, నా కష్టనిష్ఠురములను విశదీకరించుటకు పైజెప్పిన తార్కాణములు చాలునని ఇంతటితో విరమించుచున్నాను.

(2 పేజి చూడుడు)

రోడ్ల అభివృద్ధి

ప్రభుత్వవారి క్రొత్త స్కీములు

ఉదకమండలం, జూలై 5:—

ఈ రాష్ట్రంలో జిల్లాలయందు మార్కెటుల సదుపాయముల కొరకు 2, 3 లక్షల రోడ్లు విభజనకు క్రొత్త స్కీము తయారు చేయవలెనని చీఫ్ ఇంజనీరుని ప్రభుత్వంవారు కోరిరి. అతడు జిల్లాబోర్డు ఇంజనీరులతో సంప్రతించి స్కీము తయారు చేయును.

వెనుగారి 7 సం॥ రోడ్ల అభివృద్ధి స్కీము పూర్తిగ అమలుజరిగింది. గ్రామాలకు రోడ్ల అభివృద్ధికి 5 సం॥ స్కీము గూర్చి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు.

నా ఆకాశయానం

(మా కార్యాలయోద్యోగి)

చెన్నపురి, జూలయి 5:—

ఆకాశయానం చేసే భాగ్యం రాముడికి, రుష్యశృంగుడికి పూర్వం దక్కింది. సాధారణంగా భూలోకంలో యేదైనా ఘోరయుద్ధాలు జరిగేప్పుడు, ధర్మపక్షం జయించి నప్పుడు దేవతలు విమానాలమీద ఆకాశంపైకి వచ్చి పుష్పవర్షం కురిపించేవారని పురాణప్రసిద్ధి. ఈ జేరుడి పుష్పక విమానంలో ఎంతమందెక్కినా ఇంకోటికి ఎడం ఉంటూనే ఉండేదిట. ఆ రోజుల్లో నేం-ప్రతిరోజుల్లో గూడా-ఆకాశ యానం చేశాడంటే అపురూపమే అని కొందరంటారు. నేనుమాత్రం దానికి ఒప్పుకోను. అయితే మనవాళ్ళకు చేతిగాక విమానాలు విరివిగా ఉపయోగించక పోలేదు, విమాన యానం తెలియక పోనూలేదు. మన పురాణాల్లో విమాన ప్రశంస వచ్చిన సందర్భాలు కొల్లలు. అయితే అది పరిమితంగా ఉపయోగించారు.

ఆధునికయుద్ధాల్లో విమానబలాధిక్యత పూర్తిగా గాకపోయినా అధికభాగమైనా ముఖ్యఅంగం అనాలి పూరికే బలగంవున్నా ప్రయోజనంలేదు. దానిని తెలివితేటలతో ఉపయోగించే ప్రవీణు లుండాలి. లేకపోతే ఇతరబలా లెన్నియున్నా శత్రువుల జయించటం అసాధ్యం.

ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే ఈ మధ్యన అనగా గత మాసాంతంలో దక్షిణ ఇండియాలో జరిగిన సైనిక వైమానిక ప్రదర్శనంలో తోడి పత్రికాప్రతినిధి బృందంతో బాటు నేను పాల్గొన్నాను. మాది అర్. ఏ. ఎఫ్. బాంబరు. మా విమానాలు ఒక వ్యూహంగా బయలుదేరి సైన్యపు వ్యూహానికు అనుగుణంగా శత్రువుమీద దాడి చేశాయి.

మావిమానం విహంగంవలె వుంది. నావంటికి ఒక పారాచ్యూట్ బెల్టు తప్ప ఇంకే మీ కట్టేమీలేవు. మామూలుగా 60, 80 మైళ్ల వేగంతో కాగ్లో నిర్మానుష ప్రదేశాన పోతూంటే యెట్లా ఉంటుందో విమానంలో పోతూంటే నూడా అట్లాగే ఉంటుంది. మేం షుమారు 2½ గంటల సేపట్లో శత్రుసామ్రాజ్యంపైకి జయప్రదంగా దాడిచేసి విజయవిహారులమై అస్తమయం వెళ్లటికి యత్నిస్తూ ఉన్నాం. మా విమానచోదకుడు బర్మాయుద్ధంలో పాల్గొన్నవాడు, నేర్పరి. సాధారణంగా మన సంప్రదాయం ప్రకారం రథికుడు చిన్నవాడుగనూ సారథి పెద్దవాడుగనూ ఉండి రథికుణ్ణి 'ఆయుష్మాన్' అని సంబోధించటం మన అనుభవంగాని మాచోదకుడు వాకంటె ఒకటి రెండేళ్లు చిన్నవాడు. పైగా ఇప్పటి విమానాల్లో ఎక్కితే చెవులు గింగిరెత్తి కొంతసేపటికి దిబ్బెళ్లు తేలిపోతేయ్. పూర్వపుల విమానాలు నిశ్శబ్దంగా పోయినాయి. వాళ్లెంత సుఖంగా, చెవకదశరథుడు రాక్షసులతో యుద్ధంచేస్తూంటే దశరథుడి రథం కిలజారిపోతుంది. అది స్వర్గంనుంచి వచ్చేసందర్భమని ఇష్టి. ఆ సమయంలో పైకెయి తన చేలంపు కిలగాబెట్టి దశరథుడు యుద్ధంలో వెళ్లటానికి కారకురాలై తరువాత రామాయణానికంతకూ కారణమైంది. అయితే ఇప్పుడుగూడా పైన విమానప్రమాదం ఏమున్నా సంభవిస్తే ప్రతీతితో నడిపేవాళ్లున్నారు. మా వ్యూహసమయంలోని ఒక విమానం శత్రుపోరాట విమానంవల్ల దెబ్బతింటంవల్ల ఆరోదకుడు అతి మెళకువతో దాన్ని నడుపుకొని విమానాశ్రయానికి చేరవలసొస్తే అతనికేర్పు ప్రశంసనీయమె. ఇదంతా నిజంగా శత్రువుతోచేసిన యుద్ధంగాదు సుమీ. మనసేనలో మనసేన చంటిపిల్లలు ఉత్తిత్తి బొమ్మల పెళ్లిలా జరుగుతున్నట్లు, కెండుపడుటలేక తర్ఫీదు లోపం పోట్లాడుకున్నట్లు జరిగినప్రదర్శనం మాత్రమే ఇల్లాంటివి న్యాయాలు చేసుకుంటూనే నిజంగా శత్రువు వచ్చినపుడు ధైర్యంగా ఎదుర్కోవటానికిగాని, మనం దండెత్తి పోవటానికిగాని, కావలసిన అనుభవజ్ఞానం మెరుగుపడుతుంది. ఇల్లాంటి విన్యాసాల్లో ఇంత ప్రాణాన్యంతో మెలగిన మన సైనికులకు సైనికులు సమయము వచ్చినపుడు శత్రువుకు సరిగా సమాధానం చెప్పకేరని ఎవరనగలరు?

విషీచర్యల రద్దు

ఫ్రెంచికమిటీ తీర్మానాలు

అల్జీర్సు, జూలై 6:—

మంగళవారం ఫ్రెంచికమిటీ సమావేశం జరిగింది. దాని ఫలితంగా ఫ్రెంచి పాప్యులర్ పార్టీ దాని అనుబంధసంఘాలు శాఖలు రద్దుచెయ్యబడినవి. మారిశాశ్ ఫ్రెంచి వైమానికులకు ఒక పాఠశాలను పెట్టతీర్మానించడమైనది. 1940 జూన్ 16 వ తేదీ నుంచి విషీప్రభుత్వం గావించిన చర్యలన్నీ రద్దుచెయ్యడమైనవి.

పాప్యులర్ పార్టీ రద్దు

ఫ్రెంచి ఫాసిస్టు నాయకుడు జాకెసీరారియస్ ద్వారా జాతీయతో సంబంధము ఉంచుకొనిన పాప్యులర్ పార్టీ రద్దుచెయ్యబడినదని అధికారికంగా ప్రకటించబడినది.

మార్టినిక్

మార్టినిక్ ఫ్రెంచి దాస్య విమోచన సంఘంలో చేరిందని మొరాకో రేడియో చెప్పినది.

గుట్టుమార్కు అమ్మాదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది.

అమ్మాదాంజన్ డిపో, బెంగుళూరు సిటి.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా మాపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

BANISH
ASTHMA
by smoking
GRIMAULT'S CIGARETTES
గ్రిమాల్ట్స్ ఉమ్మెత్త, ఇండియన్ సిగరెట్లను కాల్